


# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

సోమవారం 22 డిసెంబర్ 2025 - పేజీలు 14



# అట్టహాసంగా ప్రారంభమైన మంగళగిరి ప్రీమియర్ లీగ్-4

- పోటీలను ప్రారంభించిన నారా బ్రాహ్మణి
- నారా బ్రాహ్మణికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మహిళలు, కూటమి నాయకులు
-పాల్గొన్న ఎంపీ సానా సతీష్, హీరో సిద్ధార్థ్ నిఖిల్

# క్రికెట్ టోర్నమెంట్



**మంగళగిరి, మేజర్ న్యూస్:** జనవరి 23న రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి, మంగళగిరి శాసన సభ్యులు నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళగిరి పట్టణంలోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణం(బోగి ఎస్టేట్స్)లో మంగళగిరి ప్రీమియర్ లీగ్-4 క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ఆదివారం ఉదయం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. నారా బ్రాహ్మణి, ఎంపీ సానా సతీష్, హీరో సిద్ధార్థ్ నిఖిల్, నియోజకవర్గ కూటమి నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి పోటీలను ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రికెట్ పోటీలతో క్రీడా ప్రాంగణం సందడిగా మారింది. జనవరి 21 వరకు జరిగే ఈ పోటీలకు విశాలమైన మైదానంలో విస్తృత ఏర్పాట్లు చేశారు. వందలాది మంది కూర్చొని తిలకించేలా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా హీరో నిఖిల్ మాట్లాడుతూ.. ఇప్పటి వరకు 21 సినిమాలు చేశాను. మంత్రి నారా లోకేష్ గారన్నా, క్రికెట్ అన్నా నాకు చాలా ఇష్టం. ఏపీ ఎంతో అభివృద్ధి చెందుతోంది. అన్ని రంగాలలో ఏపీ ముందుకు వెళుతోంది. 128 జట్లతో పోటీలను నిర్వహించడం గొప్ప విషయమన్నారు. మంగళగిరిలో జరుగుతున్న అభివృద్ధి చూస్తుంటే ఆనందంగా ఉందన్నారు. నారా బ్రాహ్మణికి

2 లో

# రెండు చుక్కలు వేయించి నిండు జీవితాన్ని నిలపండి



2 లో

## జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపు

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** రెండు పోలియో చుక్కలు వేయించండి.. నిండు జీవితాన్ని నిలపండి అని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా గుంటూరు పట్టణం శ్రీనివాసతోట యు.పి.హెచ్.సి కేంద్రంలో ఆదివారం జిల్లా కలెక్టర్ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి రెండు పల్స్ పోలియో చుక్కలు వేయించాలన్నారు. జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించుటకు 958 పోలియో బూత్ లు, 16 ట్రాన్సిట్ పాయింట్లు, 6 బఫర్ స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ఐదు సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలు 2,14,981 మంది ఉన్నారని తెలిపారు. 2,57,980 డోసులు, 12,899 వాయల్ లు సిద్ధం చేశామని

# నగరంలో రూ.500 కోట్లతో రోడ్లు, డ్రైనేజీలు, వాటర్ సిస్టమ్స్ పనులు చేపడుతున్నా



2 లో

# న్యాయ వ్యవస్థకు జిల్లా న్యాయ వ్యవస్థ మూల స్థంభం



## సుప్రీమ్ కోర్టు న్యాయ మూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** న్యాయ వ్యవస్థకు జిల్లా న్యాయ వ్యవస్థ మూల స్థంభం అని సుప్రీమ్ కోర్టు న్యాయ మూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా అన్నారు. జ్యుడిషియల్ అకాడమీలో నిర్వహించిన "రాజ్యాంగ దృక్కోణం - జిల్లా న్యాయ వ్యవస్థ పాత్ర" (అప్ హోల్డింగ్ ద కానిస్టిట్యూషనల్ విజన్ - ద రోల్ ఆఫ్ డిస్ట్రిక్ట్ జూడీషియరీ) అనే సెమినార్ లో సుప్రీమ్ కోర్టు న్యాయమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కీలక ఉపన్యాసం చేశారు. ప్రపంచంలోనే భారత న్యాయ వ్యవస్థ అతి పెద్దదని

వివరాలు 2లో...

# హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేయాలి

లలితా పీఠం వ్యవస్థాపకులు శర్మాజీ లాలుపురం

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** హిందూ మతం ఎంతో పవిత్రమైనది. హిందూ ధర్మ పరిరక్షణకు సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలి అని చౌడవరం లలితా పీఠం వ్యవస్థాపకులు



వివరాలు 2లో...

# న్యాయ వ్యవస్థకు జిల్లా న్యాయ వ్యవస్థ మూల స్థంభం

మొదటి పేజీ తరువాయి

అన్నారు. అనేక దేశాల రాజ్యాంగాల కంటే ఉత్తమ లక్షణాలను కలిగి ఉందన్నారు. న్యాయ వ్యవస్థలో ప్రతి అంశంలో రాజ్యాంగం నిర్దేశించిన సూత్రాలకు అనుగుణంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. క్లిష్టమైన పరిస్థితుల్లోనూ ప్రశాంతంగా, స్థైర్యంగా ఉండాలని సూచించారు. రాజ్యాంగంలో జిల్లా న్యాయ వ్యవస్థకు ఉత్తమ స్థానం కల్పించడం జరిగిందన్నారు. ఉత్తమ న్యాయం అందించడమే న్యాయ వ్యవస్థ ప్రధాన విధిగా గుర్తించాలని సూచించారు. సామాన్యునికి న్యాయం చేరువ కావడానికి న్యాయ వ్యవస్థ పనితీరు మీద ఆధారపడి ఉంటుందని అన్నారు. న్యాయ స్థానంలో జరిగే విచారణ సామాన్యునికి సైతం అర్థం కావాలని, అప్పుడే న్యాయ వ్యవస్థపై విశ్వాసం, నమ్మకం పెరుగుతుందని చెప్పారు. న్యాయ వ్యవస్థ చట్టానికి, గౌరవానికి వారధిగా పనిచేయాలని అందుకు న్యాయ మూర్తులుగా విలువలు, బాధ్యతలు పాటించాలని, మంచి క్రమ శిక్షణ, న్యాయ పరిజ్ఞానం కలిగి ఉండాలని ఉద్బోధించారు. పోటీ తత్వంలో విజయం సాధించే దిశగా ప్రతి న్యాయ మూర్తి తయారు కావాలని, రోజు రోజుకు పరిజ్ఞానం పెంపొందించు కోవాలని అన్నారు. రాజ్యాంగ విలువలు కాపాడటం ఒకటే విధులలో భాగం కాదని, ప్రతి అంశాన్ని స్పృశించడం ముఖ్యమని పేర్కొన్నారు. ప్రస్తుత విధులు నిర్వహణతోపాటు పాత రికార్డులు చదవడం ద్వారాను అపారమైన అవగాహన కలుగుతుందని అన్నారు. తీర్పులు ఇవ్వడం ఒక్కటే న్యాయ వ్యవస్థ ప్రక్రియ కాదని, ఆ తీర్పుల్లో నిబద్ధత ఉండాలన్నారు. తీర్పు ఇవ్వడంలో న్యాయమూర్తి ప్రవర్తన అత్యంత ప్రాధాన్యత కలిగి ఉన్నారు. రాజ్యాంగం సూచించిన మార్గదర్శకాలలో శాసన వ్యవస్థ, న్యాయ వ్యవస్థ, కార్యనిర్వహణ వ్యవస్థ నడవాలని, అది కేవలం న్యాయపరమైన డాక్యుమెంట్ మాత్రమే కాదని స్పష్టం చేశారు. రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు ఇచ్చిందని చెప్పారు. ఇందులో జిల్లా న్యాయ వ్యవస్థకు సముచిత స్థానం ఉందని, ప్రతి వ్యక్తి మొదటగా జిల్లా న్యాయ వ్యవస్థ వద్దకు మాత్రమే వస్తారని అన్నారు. అనేక తీర్పులు పౌరుల నమ్మకం, విశ్వాసం చూరగొన్నాయని న్యాయమూర్తి చెప్పారు. కేసుల విచారణ చాలా దశల్లో జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రజల హక్కులు కాపాడాలని, సాంకేతికత ఎంత వచ్చినప్పటికీ న్యాయం అనేది మానవతా దృక్పథంపై ఆధారపడిందని అన్నారు. అత్యుత్తమ తీర్పులు (ల్యాండ్ మార్క్ జడ్జిమెంట్) ఇవ్వడం ఒక్కటే పనితీరుకు నిదర్శనం కాదని, రోజువారి వ్యవహారాలను నిబద్ధతతో, పౌరుల నమ్మకం మేరకు పరిష్కరించడంలో ఉన్న సంతృప్తి గొప్పదని వివరించారు. ఇచ్చే తీర్పులు ప్రజలను ఆకర్షించక పోవచ్చని, కానీ ఒక వ్యక్తికి గొప్ప ఉపశమనం కలిగించవచ్చని అన్నారు. ఎటువంటి పరిస్థితుల్లోనూ న్యాయ మూర్తి ప్రశాంతత, నిగ్రహం, ఓపిక, స్థైర్యంతో వ్యవహరించాలని అప్పుడే నిజాయితీ, నిష్పక్షపాత తీర్పులు ఇవ్వగలరని అన్నారు. కొన్ని సమయాల్లో క్లిష్టతరమైన, అతివిశ్వాసంతో కూడిన సాక్ష్యాలు విచారణలో రావచ్చని తెలిపారు. తీర్పులు ఇవ్వడం అంటే వివాదాలను పరిష్కరించడం మాత్రమే కాదని.. న్యాయానికి ఒక మంచి రూపు ఇవ్వడమని అభిప్రాయపడ్డారు. మంచి తీర్పులు ఇచ్చుటకు ఏమి చేయాలో స్పష్టమైన ప్రణాళిక, అవగాహన ఉండాలని ఎటువంటి పరిస్థితుల్లోనే ఆధారాబాధరా తీర్పులు ఇవ్వరాదని చెప్పారు. కనిపించేవి, కనిపించని అనేక కారకాలు ఉండే అవకాశాలు ఉంటాయని అటువంటి సమయంలో కష్టమైన వైఖరితో ఉండాలని చెప్పారు.రాజ్యాంగం ప్రతి వ్యక్తి నిజ జీవితంలో ప్రతిరోజు చేపట్టాల్సిన అంశాలను పొందుపరచడం జరిగిందని వాటిని ప్రతి ఒక్కరూ పూర్తిస్థాయిలో అమలు చేసి వారి పాత్రలో కీలకం కావాలని అన్నారు. రాజ్యాంగం ప్రతిక్షణం మా ఒక మంచి మార్గదర్శిగా ఉండాలని, న్యాయమూర్తిగా ప్రమాణం స్వీకారం చేసే రోజున చేసిన ప్రమాణం గుర్తుపెట్టుకోవాలని ఆయన సూచించారు. అన్నిటికంటే మనస్సాక్షి ఎంతో ముఖ్యమైనదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి మరియు రాష్ట్ర జ్యుడిషియల్ అకాడమీ పాట్రన్ ఆఫ్




చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ జిల్లా న్యాయవ్యవస్థ న్యాయవ్యవస్థలోకే ముఖ్యమైనదని అన్నారు. జీవించే హక్కు కలిగి ఉండడం అంటే వ్యక్తి జీవించడం ఒకటే కాదని, మంచి జీవనాన్ని గడిపే హక్కు కలిగి ఉండటం అని స్పష్టం చేశారు. న్యాయవ్యవస్థ పనితీరులో ఏమాత్రం అశ్రద్ధ ఉన్న అధికరణ 14,15 ప్రకారం న్యాయాన్ని సక్రమంగా వెలువరించడం సాధ్యం కాదని అన్నారు. రాజీలేని న్యాయ వ్యవస్థను నిర్వహించడంలో ప్రతి ఒక్కరూ ప్రముఖ పాత్ర పోషించాలని కోరారు. రాజ్యాంగాన్ని సక్రమంగా పరిరక్షించుకోవడమే రాజ్యాంగానికి ఇచ్చిన విలువ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయ మూర్తి, జ్యుడిషియల్ అకాడమీ బోర్డు ఆఫ్ గవర్నర్స్ అధ్యక్షులు జస్టిస్ రవినాథ్ తిల్హారి మాట్లాడుతూ రాజ్యాంగం ప్రతి వ్యక్తికి పౌర హక్కులు ఇచ్చిందన్నారు. వీటిని జిల్లా న్యాయ వ్యవస్థ పటిష్టంగా రక్షణ కల్పించాలన్నారు. మహిళలు, చిన్నారులు పై వచ్చే వివాదాలు చాలా మేరకు సున్నితమైనవని సరైన ప్రక్రియ ద్వారా పరిష్కరించాలని అన్నారు. క్షేత్రస్థాయిలోనే స్పష్టమైన విధానాన్ని అవలంబించడం ద్వారా కేసుల పరిష్కారంలో రాజ్యాంగ మార్గదర్శకాల మేరకు చేయవచ్చని చెప్పారు. రాజ్యాంగ పీఠికలో ప్రతి పౌరునికి ఆర్థిక, సామాజిక, సౌబ్రాతృత్వం వంటి అంశాలను కల్పించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో హై కోర్టు న్యాయమూర్తులు, జ్యుడిషియల్ అకాడమీ డైరెక్టర్ చింతలపూడి పురుషోత్తం కుమార్, జిల్లా ప్రధాన న్యాయ మూర్తులు, రాష్ట్రంలో వివిధ జిల్లాలో పనిచేస్తున్న న్యాయ అధికారులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేయాలి

మొదటి పేజీ తరువాయి



ఎం. సుబ్రహ్మణ్య శర్మ (శర్మ జీ) సూచించారు. గుంటూరు మండలం లాలుపురం గ్రామంలో ఆదివారం హిందూ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రాల్యీ నిర్వహించారు. చిన్నారుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి శర్మజీ ముఖ్య అతిథిగా విచ్చేశారు. భక్తులను ఉద్దేశించి ఆయన అనుగ్రహ భాషణ చేశారు.హిందూ ధర్మంలో కట్టు..బొట్టు.. అనేది ఎంతో ముఖ్యం. ఆ విషయాలను తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్నతనం నుంచి నేర్పించాలి. ప్రతి ఒక్కరూ ధర్మ రక్షణ చేయాలి.పరమాత్మ ధర్మ పక్ష పాతి. హిందూ ధర్మం గురించిమహర్షులు అన్ని నేర్పించారు. ఎవరో వచ్చి మనకు చెప్పాలిసిన అవసరం లేదు. ఎన్ని మతాలు వచ్చినా..హిందూ ధర్మానికి హాని జరగదు. హిందూ ధర్మం అనేది దైవ స్వరూపిణి. కాబట్టి.. చెదువు ఉండదు. కొన్ని 100 సం. అయోధ్యలో రామాలయం లేదు. ఇక రామాలయం చూడలేము అనుకున్నాం.. చూసాం..అదే ధర్మ విజయం. అప్పటి వరకు ఓర్పుగా ఉండాలి. ప్రకృతి ని కూడా రక్షించుకోవాలి. అదీ ఒక ధర్మమే.హిందూ ధర్మం పరిరక్షణకు కృషి చేద్దాం అని శర్మాజీ వివరించారు. గ్రామ పెద్దలుఉగ్గిరాల ఉదయ చంద్రరావు మాట్లాడుతూ... శర్మ జీ గురువు ఇచ్చిన రక్ష వల్ల 20 రోజులుగా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న తన తల్లి కోలుకొని బయటకు వచ్చినట్లు వివరించారు.మండెల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ..తన కుమార్తె శర్మజీ ఇచ్చిన రక్ష వల్ల క్రమేణా కోలుకొంటుందని వివరించారు. అనంతరం హిందూ సమ్మేళనం కమిటీ సభ్యులు శర్మ జీని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భరతమాత, ఝాన్సీ లక్ష్మీబాయి, అల్లూరి సీతారామరాజు, భగత్ సింగ్, స్వామి వివేకానంద వేషధారణలు వేసిన చిన్నారులను శర్మాజీ అభినందించారు

# రెండు చుక్కలు వేయించి నిండు జీవితాన్ని నిలపండి

మొదటి పేజీ తరువాయి

వివరించారు. 784 రిస్క్ ప్రాంతాలు గుర్తించామని, 104 రూట్ లు, 72 మొబైల్ టీమ్ లు, 4,090 వ్యాక్సినేటర్లు ఏర్పాటు చేశామని చెప్పారు. మొత్తం 4,406 మంది వైద్య, విద్యా శాఖ సిబ్బంది ఇందులో పాల్గొంటున్నారని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయలక్ష్మి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ఏ. శ్రావణ బాబు, తదితతరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన మంగళగిరి ప్రీమియర్ లీగ్-4 క్రికెట్ టోర్నమెంట్

మొదటి పేజీ తరువాయి

'బిజినెస్ టుడే మోస్ట్ పవర్ ఫుల్ ఉమెన్ ఇన్ బిజినెస్ అవార్డు' రావడం పట్ల శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అందరూ కలిసి నారా బ్రాహ్మణికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యసభ సభ్యులు సానా సతీష్ మాట్లాడుతూ... నియోజకవర్గంలోని యువతను ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో మంత్రి నారా లోకేష్ ఎంతో ఖర్చుతో కూడిన క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి టోర్నమెంట్లను నిర్వహిస్తున్నారని చెప్పారు. నారా లోకేష్ ప్రోత్సహించడం వలనే మంగళగిరి నుంచి కేపీ సాయి రాహుల్ ఆంధ్ర జట్టులో ఆడుతున్నారని, అలాగే పావని అనే మహిళ కూడా ఆంధ్ర జట్టులో ఆడుతున్నారని చెప్పారు. ఈవెంట్ స్పాన్సర్లుగా సాయి పావని కన్ స్ట్రక్షన్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్, బిజ్ 51, సోనోవిజన్, హోటల్ డి దేవ్, తాడేపల్లి మెడ్ స్టార్ హాస్పటల్స్, సిగ్నేచర్ డైన్, హైపర్ ప్యాక్ ప్రైవేట్ లిమిటెడ్, కోకోకోలా, వీ వైబ్ ఈవెంట్స్ వ్యవహరించనున్నాయి. ప్రతి మ్యాచ్ను గోపీ టీవీ యూట్యూబ్ ఛానల్, వి డిజిటల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం అందించడం జరుగుతుందని చెప్పారు. ప్రీమియర్ లీగ్ సీజన్-4 పోటీలలో ప్రథమ బహుమతి కింద రూ.3 లక్షలు మంగళాద్రి డెవలపర్స్, ద్వితీయ బహుమతి కింద రూ 2 లక్షలు మంచికలపూడి వైష్ణవి, తృతీయ బహుమతి కింద రూ.లక్ష నగదును వెలగపూడి కిషోర్ సహకారంతో అందించనున్నారు. అలాగే ప్రతి మ్యాచ్కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ రూ.3 వేలు జవ్వాది కిరణ్ చందు, ప్రతి మ్యాచ్ టాస్ విన్నర్కు సిల్వర్ కాయిన్, అలాగే ఫైనల్ మ్యాచ్ టాస్ విన్నర్కు గోల్డ్ కాయిన్ రేవతి జ్యూయలరీ, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ కింద ఎలక్ట్రానిక్ బైక్ వల్లభనేని భార్గవ్, బ్యాట్స్ మెన్ ఆఫ్ ది సిరీస్ రూ.25 వేలుతో పాటు ఎలక్ట్రికల్ బై సైకిల్ కాసరనేని జస్వంత్, బౌలర్ ఆఫ్ ది సిరీస్ రూ.25 వేలుతో పాటు బై సైకిల్ గుత్తా కిషోర్, ఫీల్డర్ ఆఫ్ ది సిరీస్ రూ.25 వేలతో పాటు బైసైకిల్ తాడిబోయిన మహేష్, వికెట్ కీఫర్ ఆఫ్ ది సిరీస్ రూ. 25 వేలుతో పాటు బై సైకిల్ షేక్ ఇంతియాజ్లు అందించనున్నారు. మ్యాచ్లో పాల్గొన్న క్రీడాకారులకు టీ షర్ట్స్, ట్రాక్స్ అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, ఏపీ ఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, మండల, పట్టణ అధ్యక్షులు, కూటమి నాయకులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నగరంలో రూ.500 కోట్లతో రోడ్లు, డ్రైనేజీలు, వాటర్ సిస్టమ్స్ పనులు చేపడుతున్నా

- విలీన ప్రాంతాలలో సురక్షిత తాగునీటి సరఫరా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం - రూ.35 కోట్లతో కొత్తగా 7 ట్యాంకుల నిర్మాణం
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు - మీడియాతో కేంద్రమంత్రి పెమ్మసాని, మేయర్ నాని, ఎమ్మెల్యేలు నజీర్ అహ్మద్, గల్లా మాధవి

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గుంటూరు నగరం, చుట్టుపక్కల విలీన ప్రాంతాలకు శాశ్వత, సురక్షిత తాగునీటి సరఫరా కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతోంది. గుంటూరు నగరంలో ప్రజల తాగునీటి సమస్య పరిష్కారార్థం ఏటి అగ్రహారం, ఉద్యోగ నగర్ లో ఏర్పాటుచేసిన ఎలివేటెడ్ లెవెల్ సర్వీస్ రిజర్వాయర్లు, ఎం జీ వో కాలనీలో అర్బన్ హెల్త్ ప్రైమరీ సెంటర్ కు స్థానిక ఎమ్మెల్యే గల్లా మాధవితో కలిసి గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ బ్రహ్మసాని చంద్రశేఖర్ ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి పెమ్మసాని ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు గుంటూరు నగరానికి సమగ్ర నీటి సరఫరా కల్పించడమే మా ప్రధాన లక్ష్యం. నగర పరిసర ప్రాంతాల్లో 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఎలివేటెడ్ స్టోరేజ్ ట్యాంకులు శిథిలావస్థకు చేరుకున్నాయి. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా మొత్తం 7 ట్యాంకులను కొత్తగా పునర్నిర్మించేందుకు రూ.35 కోట్లతో ప్రణాళిక రూపొందించాం. ఆదివారం ఏటి అగ్రహారం, ఉద్యోగ నగర్ ప్రాంతాల్లో ట్యాంకులకు శంకుస్థాపనలు చేపట్టాం. వచ్చే వారం బీఆర్ స్టేడియం ట్యాంకుకు శంకుస్థాపన జరుగుతుంది. మిగిలిన ట్యాంకుల పనులకు టెండర్ ప్రక్రియ త్వరలో పూర్తవుతుంది. నీటి సరఫరాను మరింత బలోపేతం చేసేందుకు ఉండవల్లి ప్రాంతంలో 600 హెచ్.పీ సామర్థ్యంతో పంపింగ్ వ్యవస్థను రూ.3.28 కోట్లతో అభివృద్ధి చేస్తున్నాం. అదేవిధంగా 15వ ఆర్థిక సంఘం నిధుల కింద రూ.1 కోట్లతో ఒక అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్కు శంకుస్థాపన చేయనున్నాం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమృత్ పథకం కింద రూ.370 కోట్లతో కృష్ణా నది నుంచి గుంటూరుకు నేరుగా నీటిని తీసుకువచ్చే ప్రాజెక్టును ఆమోదించారు, ఇది వచ్చే 50100 సంవత్సరాలకు బలమైన బ్యాక్గా ఉంటుంది.ముఖ్యంగా గమనించాల్సింది ఈ పనులన్నీ జీఎంసీ జనరల్ ఫండ్స్ నుంచే చేపడుతున్నాం. కూటమి ప్రభుత్వంపై, ముఖ్యంగా నారా చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ నాయకత్వంపై ఉన్న నమ్మకంతో కాంట్రాక్టర్లు ముందుకు వస్తున్నారు. అధికారుల సమన్వయంతో గుంటూరులో సుమారు రూ.500 కోట్లతో రోడ్లు, డ్రైనేజీలు, వాటర్ సిస్టమ్స్ పనులు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే గల్లా మాధవి, గుంటూరు మేయర్ కోవెలమూడి నాని, జీఎంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ పంపిణీలో అవకతవకలు పాల్పడితే కఠిన చర్యలు

**కొల్లిపర, మేజర్ న్యూస్:** రేషన్ పంపిణీలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ సిద్ధార్థ హెచ్చరించారు. మండల కేంద్రమైన కొల్లిపరలో రేషన్ దుకాణాలను ఆయన పరిశీలించారు. నిత్యావసర సరుకుల పంపిణీపై డీలర్లకు పలు సూచనలు, సలహాలు అందించారు. స్టాక్ రిజిస్టర్లు పరిశీలించారు. రేషన్ కార్డు దారులకు సకాలంలో సరుకులు అందించాలని ఆదేశించారు.

## ఉపాధి హామీ పనులు తనిఖీకు సహకరించండి

**కొల్లిపర, మేజర్ న్యూస్:** జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలో రూ. 3 కోట్ల పనులు జరిగినట్లు ఎంపీపీ భీమవరపు పద్మావతి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీపై మండల స్థైర్ అధికారులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పనులపై తనిఖీ చేస్తున్న బృందానికి ప్రజలు సహకరించాలని కోరారు.

## గడ్డివామి దగ్ధం

**కొల్లిపర, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వల్లభాపురం గ్రామంలో వరిగడ్డి వాముకు ప్రమాదవశాత్తూ నిప్పంటుకుంది. అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించారు. అగ్నిమాపక శకటం సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ప్రమాదంలో సుమారు రూ. 90 వేల నష్టం వాటిల్లిందని తెలిపారు.

## వీబీజీ రాంజీ ఉపాధి బిల్లు రద్దు చేయాలి

**కొల్లిపర, మేజర్ న్యూస్:** పేదల హక్కులను కాలు రాసేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విబిజి రాంజీ ఉపాధి బిల్లును రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త ఉపాధి చట్టం వల్ల రాష్ట్రాలపై భారం పెరిగి ఉపాధి పనులు ఆగిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. 2005 ఉపాధి హామీ పథకంలో పని డిమాండ్ ను బట్టి నిధులు కేటాయింపులు చేసే వారిని నేడు నిధులను బట్టి పనులు కేటాయింపు చేయడానికి కొత్త ఉపాధి బిల్లులో చేర్చారని ఇది కేవలం రాజకీయ ప్రయోజనం కోసమే ఉపయోగపడుతుంది తప్ప గ్రామీణ పేదలకు ఉపయోగపడదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి ఇష్టం లేని రాష్ట్రాలకు నిధులు రాకుండా ఉండే అవకాశం ఉందని ఇది దుర్మార్గమని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములక శివ సాంబి రెడ్డి మాట్లాడుతూ 2005 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం వల్ల పని లేని రోజుల్లో గ్రామీణ పేదలకు పనులు దొరికి వలసలు తగ్గాయని నేడు వ్యవసాయంలో యాంత్రికరణ నేపథ్యంలో వ్యవసాయ కార్మికులకు పనులు లేకుండా పోయాయన్నారు. పనులు లేనివారికి వారికి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం ఎంతో ఉపయోగకరంగా ఉందని అటువంటిది కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విబిజి రాంజీ బిల్లు వల్ల పనులు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. తద్వారా మరల వలసలు పెరిగే పరిస్థితి ఉందని తెలిపారు. వెంటనే 2025 ఉపాధి చట్టాన్ని రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జిలుగు ముక్కంటి, పీకా ధనలక్ష్మి, పిల్లి గ్రేస్ మ్మ ,బేతాళ శకుంతల, బేతాళ దానమ్మ, పిల్లి మాధవి, పిల్లి లూదర్ తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

**కొల్లిపర, మేజర్ న్యూస్ :** సూపర్ సిక్స్ లో భాగంగా ఎన్నికల సందర్భంగా హామీలు ఇచ్చిన కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత మాట మార్చారని రైతు సంఘం నాయకులు ములకా శివసాంబిరెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా దర్శి మరియదాసు, యండపాటి మోషే, పిల్లి శ్రీనివాసరావు లు మాట్లాడుతూ ఎకరానికి రూ. 30 వేలు ముందస్తు కవులు చెల్లించామని, మరో రూ. 30 వేలు పెట్టుబడి పెట్టామని తెలిపారు. కౌలు కార్డు లు అందరికీ ఇవ్వలేదని, గుర్తింపు కార్డులు ఉన్నవారికి బ్యాంకు రుణాలు మంజూరు కావడం లేదని వారు తెలిపారు. ప్రైవేటు వడ్డీ నూటికి రూ. 2 రూ.3 పెట్టి సాగు చేస్తున్నాము అని ఆవేదన వ్యక్తం చేశారు. సాంబిరెడి మాట్లాడుతూ వాస్తవ సాగుదారులు గుర్తించి పెట్టుబడి సాయం వెంటనే ఇవ్వాలి అని శివ సాంబిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అత్యాచారనికి గురైన యువతిని పరామర్శించిన - ఎమ్మెల్యే

**పొన్నూరు, మేజర్ న్యూస్:** తెల్లవారు జామున పొన్నూరు పట్టణంలోని వీవర్స్ కాలనీ వద్ద =&దీ రోడ్డు పక్కనే చిన్న ఇంట్లో నివసిస్తూ, నాయనమ్మ వద్దే వుంటున్న యువతి నిద్రిస్తున్న సమయంలో చింతలపూడి గ్రామానికి చెందిన యువకుడు కత్తితో బెదిరించి అత్యాచారానికి పద్డ అన్న విషయాన్ని తెలుసుకుని పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ తీవ్ర దగ్భ్రంతికి గురి అయ్యారు.అత్యాచారాన్ని గురైన బాధితురాలని వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి, అత్యాచార ఘటనను అడిగి తెలుసుకున్నారు ,బాధిత కుటుంబానికి అండగా వుంటామని భరోసాను కల్పించారు.నిందితుడికి కఠిన శిష్టపడేలా చేస్తామని హామీ ఇచ్చారు. ఇటువంటి సంఘ విద్రోహులకు పాల్పడే వారిపై సస్పెక్టెడ్ రౌడీషీట్స్ ఓపెన్ చేసి చట్ట పరంగా వారిని కఠినంగా శిక్షించే విధంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## విద్యను కాపాడుకుందాం-ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుందాం



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** యూనియన్ క్యాబినెట్ ఆమోదించిన వికసిత్ భారత్ శిక్షా అధీక్షక్ బిల్లు 2025 ను స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) తీవ్రంగా ఖండిస్తోంది. ఈ రోజు పొన్నూరు మండల కమిటీ ఆధ్వర్యంలో బిల్లును వ్యతిరేకిస్తూ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా లిఎస్ఎఫ్ఐ గుంటూరు జిల్లా కార్యదర్శి షేక్.సమీర్‌లి మాట్లాడుతూ గతంలో 2018లో ప్రవేశపెట్టిన హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (ఎజుజ×) బిల్లునే కొత్త పేరుతో తిరిగి తెచ్చి, ప్రజాభిప్రాయాలను మరియు విద్యావేత్తల విమర్శలను పూర్తిగా విస్మరించి ఈ బిల్లును ఆమోదించడం కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనం. ఖ+జ, ‍ూ×జుజు, చీజుజు వంటి స్వతంత్ర నియంత్రణ సంస్థలను రద్దు చేసి, వాటి స్థానంలో ఒకే కేంద్రీకృత సంస్థను ఏర్పాటు చేయడం ద్వారా ఉన్నత విద్యను పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకురావడమే ఈ బిల్లుకు అసలైన ఉద్దేశ్యం. ఇది విద్యా రంగ స్వయంప్రతిపత్తిని నాశనం చేసి, కార్పొరేట్ శక్తులు మరియు ‍ూా భావజాలానికి అనుకూలంగా విద్యను మలిచే ప్రయత్నంగా కనిపిస్తుంది ఈ బిల్లు అమలులోకి వస్తే, ఉన్నత విద్యా సంస్థలకు అందే ప్రభుత్వ అనుదానాలు (గ్రాంట్స్) తొలగించి, వాటి స్థానంలో అప్పుల ఆధారిత నిధుల విధానం (లోన్ సర్వీసింగ్) ప్రవేశపెట్టే ప్రమాదం ఉంది. దీని వల్ల విద్య ఖరీదైన వస్తువుగా మారి, పేద, వెనుకబడిన మరియు అణగారిన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. ముఖ్యంగా వృత్తి విద్యా కోర్సులు లేని విశ్వవిద్యాలయాలు తీవ్రంగా నష్టపోతాయి. ఇది రాష్ట్రాల హక్కులను హరించే చర్యగా, సమాఖ్య వ్యవస్థకు తీవ్ర ముప్పుగా మారుతుంది. వికసిత్ భారత్ శిక్షా అధీక్షక్ బిల్లు 2025 రాజ్యాంగ విరుద్ధమైనది మరియు భారతదేశ విద్యా రంగం యొక్క సమగ్ర, ప్రజాస్వామ్య స్వభావాన్ని దెబ్బతీయనుంది. ఈ బిల్లు అమలైతే విద్య హక్కు కాకుండా, డబ్బున్న వారు మాత్రమే కొనగలిగే వస్తువుగా మారుతుంది.ఈ ఏకపక్ష నిర్ణయాన్ని ఎస్.ఎఫ్.ఐ తీవ్రంగా ఖండిస్తోంది. కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పొన్నూరు మండల కార్యదర్శి అన్సారి, ఉపాధ్యక్షులు సుభాని, ఆబిద్, నాయకులు సమీర్, షఫీ, అల్తాఫ్,తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులతో గడపడం దేవుడిచ్చిన వరం....ప్రత్తిపాటి





**యడ్లపాడు,మేజర్ న్యూస్:** తల్లిఒడిని మించిన లాలన, ప్రేమ అంగన్ వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు అందించాలని, అంగన్ వాడీ సిబ్బంది ప్రతి బిడ్డను కంటికి రెప్పలా చూడాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. ఆదివారం మండల పరిధి లోని జగ్గాపురంలో రూ.15 లక్షలతో నిర్మించిన నూతన అంగన్ వాడీ భవనాన్ని ప్రారంభించిన ప్రత్తిపాటి.. అనంతరం అక్కడ నిర్వహించిన సీమంతం కార్యక్రమలో పాల్గొని మహిళలకు పసుపు-కుంకుమ, గాజులు, నూతన వస్త్రాలు అందించారు. తర్వాత చిన్నారులకు భోగిపళ్లు పోసి, వారితో అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం గ్రామస్తుల్ని ఉద్దేశించి మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రాల్లోని చిన్నారుల్ని తమ సొంత బిడ్డల కంటే మిన్నగా చూడాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని, తల్లిదండ్రుల వద్ద కంటే తమవద్దే పిల్లలు ఎక్కువ సేపు ఉంటారనే వాస్తవాన్ని గ్రహించాలని ప్రత్తిపాటి సూచించారు. చిన్నారుల్ని ఆడించి..లాలించి..వారికి విద్యాబుద్ధులు నేర్పాలన్నారు. పసివారితో గడపడం దేవుడిచ్చిన వరంలా, గొప్ప అదృష్టంలా భావించాలని, ఎన్ని అసంతృప్తులు, చికాకులు ఉన్నా అన్నీ పక్కనపెట్టి, పిల్లల్ని ప్రేమగా అక్కున చేర్చుకోవాలన్నారు. జగ్గాపురం సమస్యలు పరిష్కరిస్తామని, కూటమిప్రభుత్వంలో ప్రజలకు అవసరమైన అన్ని వసతులు తప్పకుండా అందుతాయని ప్రత్తిపాటి భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పనితీరు, సమర్థత.. ప్రభుత్వ పథకాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని, స్వార్థపరులు, దోపిడీదారులైన రాజకీయ నాయకుల్ని నమ్మి మరోసారి మోసపోవద్దని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు ముద్దన నాగేశ్వరరావు, పోపూరి వెంకయ్య, మద్దినేని సుబ్బారావు, పోపూరి రాఘవయ్య, మద్దూరి శ్రీనివాసరావు రెడ్డి, శివరామకృష్ణ, సర్పంచి ముద్దన తులసమ్మ, స్థలదాత రామారావు, గ్రామ పార్టీ నాయకులు పోపూరి శ్రీనివాసరావు, షేక్ బుడే, అంగన్వాడీ ప్రాజెక్ట్ డైరెక్టర్ శాంత కుమారి, అధికారులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దాచేపల్లి లో ఘనంగా వైయస్ జగన్ జన్మదిన వేడుకలు.-రక్తదానశిబిరం, పలుచోట్ల పండ్లు పంపిణ





దాచేపల్లి, డిసెంబరు 21(మేజర్ న్యూస్). ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ జన్మదిన వేడుకలు ఆదివారం పల్నాడు జిల్లా దాచేపల్లి పట్టణం తో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మొదట ఉదయం 10 గంటలకు పట్టణంలోని నారాయణపురం వైసిపి కార్యాలయంలో భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు కలిసి జగన్ బర్త్ డే కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు.ఈ సందర్భంగా మండల పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా 100 మంది కార్యకర్తలు రక్తం ఇచ్చారు.పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు జక్కా అశోక్ 25 వ సారి రక్తం ఇవ్వగా,నడికుడి మాజీ సర్పంచ్ బుర్రి విజయ్ కుమార్ సుమారు 41 సారి రక్తం ఇచ్చారు.ఇంకా అనేక మంది కార్యకర్తలు రక్తం ఇచ్చినట్లు వారు తెలిపారు.అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి పట్టణంలోని ఫాతిమా దివ్యాంగుల వసతి గృహం లో విద్యార్ధులతో పాటు పట్టణంలోని పలు ఆసుపత్రుల లోని రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.అధేవిదంగా కేసానుపల్లి, దుర్గా భవానీ కాలనీ లోని లోని వృద్ధాశ్రమాల లోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.అధేవిదంగా మండలం లోని అన్ని గ్రామాల్లో, పట్టణంలోని అన్ని వార్డుల్లో అయా గ్రామ పార్టీ నాయకులు,వార్డు కౌన్సిలర్లు, నాయకుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించారు.గామాలపాడు,సారంగపల్లి అగ్రహారం గ్రామాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.జగన్ పుట్టిన రోజు వేడుకలు జరిగిన ప్రతిచోట కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీ టిజివి కృష్ణారెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు కొప్పుల సాంబయ్య, మూలగొండ్ల ప్రకాష్ రెడ్డి,బుర్రి విజయ్ కుమార్ రెడ్డి, మునగా పున్నారావు, కందుల జాన్,కోట కృష్ణ, షేక్ జాకీర్ హుస్సేన్, షేక్ టామటా సుభాని,జక్కా అశోక్,కోలా జంపాల రెడ్డి, షేక్ సత్తార్,కొమరాబత్తిన విజయ్, షేక్ ఖాదర్ భాషా, మందపాటి వీరారెడ్డి,కుందురు తిరుపతి రెడ్డి, పరిమి బాబు,కొమ్ము బుజ్జి, మహిళ నాయకులు వంగా పద్మ,కూసం నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే సమాజంలో గౌరవం, సంస్కృతి సాంప్రదాయాలను, ప్రోత్సహిస్తున్న కేంద్రీయ విద్యాలయాలు



- శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ
- అట్టహాసంగా జరిగిన కె.వి 2 వ వార్షికోత్సవ వేడుకలు



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** విద్యతోనే సమాజంలో గుర్తింపు, గౌరవం లభిస్తుంది. ఇతర రంగాల్లో నిష్ణాతులైన వారి కంటే కూడా విద్యాధికులకె సముచిత స్థానం ఉందని శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ వివరించారు. పి ఏం శ్రీ కేంద్రీయ విద్యాలయం వార్షికోత్సవం వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రీయ విద్యాలయంలో విద్యకు ప్రాధాన్యం ఇస్తూనే సామాజిక బాధ్యత,సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట వేస్తున్నారన్నారు. కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేసిన కొద్ది రోజుల్లోనే విద్యలో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని, అలాగే క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో మంచి ప్రతిభ కనబరుస్తున్నారని విద్యాలయ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల, కళాశాల కార్యక్రమాల్లో పాల్గొన్నప్పుడు తనకు విద్యార్థి దశ గుర్తుకొస్తుందన్నారు. అనుభవాలు ఈ సందర్భంగా తాను చదువుకునే రోజుల్లో ఎన్ సి సి క్రియాశీలకంగా వ్యవహరించి ఏ బి సి సర్టిఫికెట్స్ తో పాటు ఢిల్లీ రిపబ్లిక్ వేడుకల్లో రెండు పర్యాయాలు పాల్గొన్నానన్నారు. యూనివర్సిటీ లో రెండు సార్లు గోల్డ్ మెడల్ సాధించానని తన చిన్న నాటి జ్ఞాపకాలను విద్యార్థులతో పంచుకున్నారు. గత సంవత్సరం వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్నప్పుడు నా దృష్టికి కొన్ని సమస్యలు వచ్చాయని, వాటిలో అప్రోచ్ రోడ్, వేస్ట్ గార్బేజ్ వంటి అంశాలు పరిష్కారం అయ్యాయని, కన్నా రంగయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆల్కలైన్ వాటర్ తో తాగు నీటి సమస్యను పరిష్కరించామని తెలిపారు. ప్రధాన రహదారి నుంచి స్కూల్ వరకు విధి దీపాలు ఏర్పాటుకు పంచాయితీ నిధులుతో త్వరలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల ముఖ ద్వారం వద్ద ఉన్న సరస్వతి విగ్రహానికి నమస్కరించి జ్యోతి ప్రజ్వలన చేశారు.పాఠశాల ప్రధానాచార్యులు జగదీష్ కుమార్ గుప్తా 2024-25 వార్షిక నివేదికను,సాధించిన ప్రగతిని డిజిటల్ మీడియా ద్వారా వివరించారు. సంస్కృత భాష పండితులు సౌరవ్ రాజౌరియా పాఠశాల పూర్వ స్థితినిడదిన దినాభివృద్ధి చెందిన నేటి పాఠశాలను స్థితిని,నేడు ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి విద్యార్థులకు బోధిస్తున్న బోధనా పద్ధతులను తన కవిత్వం, పద్యరూపంలో డిజిటల్ మీడియా ద్వారా కళ్ళకు కట్టినట్లు చూపించారు. అతిధుల చేతుల మీదుగా వివిధ అంశాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు బహుమతులు మెమొంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం విద్యార్థులు సందేశాత్మకంగా ప్రదర్శించిన పలు సాంస్కృతిక కళా నృత్యాలు ఆహూతులను విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో 25 వ బెటాలియన్ లెఫ్ట్ నెంట్ కల్నల్ దీపక్ కుమార్, డి ఎన్ ఆర్ ఫౌండేషన్ అధినేత దరువూరి నాగేశ్వరరావు, సాధన గుప్తా, ఆళ్ల అమరేశ్వరరావు, అప్పారావు, బలిజేపల్లి విజయ్ కుమార్, జాన్ బాబు,పోలీస్ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# జగన్ జన్మదినం - జనానికే పర్వదినం

## ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి వైసీపీ నగర ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా జగన్ పుట్టినరోజు వేడుకలు



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** కోట్లాది మంది తెలుగుప్రజల ఆరాధ్య నాయకుడు, జననేత వైయస్ జగన్ జన్మదినమంటే జనా(గా)నికే పర్వదినమని శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి వ్యాఖ్యానించారు. కార్యకర్తలు కాలర్ ఎగరేసి చెప్పుకునే గొప్ప లక్షణాలున్న ఆయన వందేళ్లపాటు ఆయురారోగ్యాలతో ప్రజలకు సేవ చేసే భాగ్యం ప్రసాదించాలని మనస్ఫూర్తిగా అభిలషించారు.మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ జన్మదిన వేడుకలు గుంటూరులో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వైసీపీ గుంటూరు నగర ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాటిబండ్ల కిరణ్ (ఆలా కిరణ్) ఆధ్వర్యంలో స్థానిక రెడ్డిపాలెంలోని వృద్ధాశ్రమంలో జరిగిన వేడుకలను ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి ప్రారంభించారు. వృద్ధులు, పార్టీ నేతలతో కలిసి బర్త్ డే కేక్ కట్ చేశారు. అనంతరం వృద్ధులకు అన్నదానంతో పాటు పండ్లు, పాలు, మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, ప్రజల సమస్యలే అజెండాగా పాలన అందించిన ఏకైక నాయకుడు వైయస్ జగన్ అని స్పష్టం చేశారు. ప్రతి కుటుంబం తన కుటుంబంగా భావించి అందరూ బాగుండాలని కోరుకున్నారు కాబట్టే జయాపజయాలతో సంబంధం లేకుండా ఆయనను ప్రజలు అమితంగా ఆరాధిస్తున్నారని తెలిపారు. పార్టీ ఏర్పాటు చేసిన నాటి నుంచి ఎన్నో అవరోధాలు, ఓటములు పలకరించినా చెక్కుచెదరని చిరునవ్వుతో ప్రజల ఆకాంక్షల సాధనే ధ్యేయంగా ఆయన ముందుకు సాగుతున్నట్లు చెప్పారు.దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి ఆలోచనలు, ఆశయాలకు అనుగుణంగా తనకు అధికారం అప్పగించిన ప్రజల కోసం బాధ్యతగా పనిచేసి ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి చూపించి దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచిన సంగతిని ఈ సందర్భంగా గుర్తు చేశారు. చేసేదే చెప్తాం.. చెప్పినవన్నీ చేస్తాం.. అనే కాకుండా ఎన్నో చెప్పని హామీలు కూడా తన పాలనలో అమలు చేసి చూపించారని తెలిపారు. ప్రస్తుతం పార్టీని అత్యంత క్రమశిక్షణతో నడుపుతున్నారని పేర్కొన్నారు. అందుకే వైయస్సార్సీపీ ఏ కార్యక్రమం చేపట్టినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఈ క్రమంలో వచ్చే ఎన్నికల్లో వైయస్ జగన్ను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రజలే స్వయంగా సిద్ధమైన వాతావరణం రాష్ట్రమంతా నెలకొని ఉందని ఆయన వివరించారు. అశేష ప్రజల ఆదరాభిమానాలతో ఆయన అధికారాన్ని చేపట్టి ప్రస్తుతం తిరోగమనంలోకి వెళ్తున్న రాష్ట్రాన్ని మళ్లీ ముందుకు తీసుకుపోవడం ఖాయమన్న ధీమాను ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి వ్యక్తం చేశారు.ఈ వేడుకలలో పార్టీ సీఈసీ సభ్యులు మందపాటి శేషగిరిరావు, కార్పొరేటర్లు పాపతోటి అంబేద్కర్, దూపాటి వంశీ, బోడపాటి కిషోర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ బత్తుల దేవానంద్, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరిశపోగు శ్రీనివాసరావు, నేతలు బైరెడ్డి రవీంద్రారెడ్డి, రెడ్డి కోటేశ్వరరావు, త్రివేణి, శివ, మల్లిక్, భాగ్యమ్మ, రాజేష్, ఆవారు విజయ్, ఆలా కిరణ్ మిత్రమండలి పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం జగన్ జన్మదిన వేడుకలు



**తెనాలి మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను 15వ వార్డు డిపో సెంటర్లో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గుంటూరు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే అన్నా బత్తుని శివకుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ తాడి బోయిన రాధిక, వైస్ చైర్మన్ మలేపాటి హరిప్రసాద్, కౌన్సిలర్ పేరం సంజీవరెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 250 మంది మహిళలకు చీరలు, దుప్పట్లు, స్వీట్లు, క్యాలెండర్ లు పంపిణీ చేశారు. ఏర్పాటు చేసిన భారీ కేక్ ను కౌన్సిలర్లు గుంటూరు కోటేశ్వరరావు, సంజీవరెడ్డి, కొర్ర యశోదలు కట్ చేశారు. ముఖ్య అతిధుల తో పాటు కోటేశ్వరావు విజయానికి కృషి చేసిన వార్డు ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో చేన్ను శ్రీనివాసరావు. సుంకర కొండలరావు, మామిడాల సుమన్, నర్రపార్వతి, బండారు పాప, రెడ్డి పార్వతి, చిన్ని, అద్దేపల్లి లక్ష్మణ్ శాస్త్రి, ముత్తం శెట్టి పెద్ద కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలియో చుక్కలు తప్పకుండా వేయించాలి - డిపిఓ



**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** ఐదేళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు తప్పకుండా వేయించాలని జిల్లా పంచాయతీ అధికారి బివి సాయికుమార్ సూచించారు. గుంటూరు శివారు చల్లావారిపాలెం లో జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆయన ఆదివారం పరిశీలించారు. 21 నుంచి 23 వరకు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ప్రధాన కూడళ్ల లో చుక్కలు వేస్తారని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు, సర్పంచ్ ఆరుదల సాంబశివరావు, కార్యదర్శి ఆళ్ల సత్యానందం, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుక్కకాటుకు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స చేయించుకోండి

**కొల్లిపర మేజర్ న్యూస్ :** వీధి కుక్కల దాడిలో గాయపడిన వారు స్థానిక ఆర్ఎంపీల వద్ద వైద్యం చేయించుకోవద్దని ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రావణి సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుక్క కాటుకు వ్యాక్సిన్, మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. కుక్క కాటు గురైన వారు తప్పనిసరిగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యం చేయించుకోవాలని హాస్పటల్ సూపర్డెంట్ డాక్టర్ శ్రావణి కోరారు.

## గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

**కొల్లిపర మేజర్ న్యూస్ :** గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెనాలి డివిజనల్ అభివృద్ధి అధికారి కె శ్రీదేవి అన్నారు. కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల కార్యదర్శిలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో జరుగుచున్న అభివ్రద్ధి పనులు, పారిశుధ్యం, మంచినీటి సరఫరా, గ్రామ సచివాలయములలో జరుగుచున్న సర్వేలను 100 శాతము పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీడీవో సిహెచ్ భార్గవ ఆయా గ్రామాలకు కార్యదర్శులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలను ఉపేక్షించేదిలేదు

**కొల్లిపర మేజర్ న్యూస్ :** అసాంఘిక కార్యక్రమాలు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెనాలి రూరల్ సీఐ షేక్ నాయబ్ రసూల్ అన్నారు. కొల్లిపర పోలీస్ స్టేషన్ ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొల్లిపర పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి, పేకాట కోడిపందాలు, అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వారిని ఉపేక్షించబమన్నారు. దొంగతనాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశామన్నారు. సమావేశంలో కొల్లిపర ఎస్సై కోటేశ్వరావు పాల్గొన్నారు.

## రౌడీషీటర్లు సత్ప్రవర్తన అలవర్చుకోవాలి

**కొల్లిపర మేజర్ న్యూస్ :** రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని ఎస్సై ప్రసాద్ అన్నారు. కొల్లిపర మండలలోని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రౌడీ షీటర్లందరూ పాత జీవితాల స్వస్తి పలికి సత్ప్రవర్తం మెదగాలని తెలిపారు. పద్ధతి మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవు అన్నారు. మండలంలోని 15 మంది రౌడీ షీటర్లు హాజరయ్యారు.

## వాహనదారులు నిబంధనలు పాటించాలి

**కొల్లిపర మేజర్ న్యూస్ :** సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా వాహనాలు నడిపిన కఠిన చర్యలు తప్పవని కొల్లిపర ఎస్సై ఎన్ సి ప్రసాద్ అన్నారు. కొల్లిపర కరకట్టపై వాహనాలు తనిఖీ నిర్వహించారు. డ్రైవింగ్ లైసెన్స్ పొల్యూషన్ సర్టిఫికెట్ వాహన పత్రాలు తనిఖీ చేశారు సంబంధిత పత్రాలు అన్ని వాహనంలోనే ఉంచాలన్నారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన చర్యలు తప్పవు అన్నారు. సరైన పత్రాలు లేని వాహన దారులకు జరిమానా విధించారు.

## నేడు డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

- నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు నగర ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి సోమవారం ఉదయం 9:30 నుండి 10:30 గంటల వరకు గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో డయల్ యువర్ కమిషనర్ (0863-2224202) కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అనంతరం "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం కౌన్సిల్ సమావేశ మందిరంలో మధ్యాహ్నం 1 గంట వరకు జిఎంసి విభాగాధిపతులతో కలిసి ప్రజల నుండి నేరుగా అర్జీలు, ఫిర్యాదులు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## మత్తు పదార్థాలు సేవిస్తే జీవితాలు అంధకారం

– సౌత్ డిఎస్పి భానోదయ



గుంటూరు జిల్లా క్రైమ్ మేజర్ న్యూస్ : మత్తు పదార్థాలు సేవిస్తే జీవితాలు అంధకారంలోకి పోతాయని, కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నం అవుతుందని సౌత్ డిఎస్పి భానోదయ సూచించారు. జిల్లా ఎస్పీ సూచన మేరకు నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం గంజాయి అక్రమ రవాణా పై నాకాబంది నిర్వహించారు. ఈ సందర్భంగా పలు రకాల వాహనాలు తనిఖీ చేశారు. కార్యక్రమంలో సిఐ వంశీధర్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా త్రోబాల్ పోటీలలో గుంటూరు ఈస్ట్ గెలుపు



గుంటూరు, జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళా చేపట్టిన త్రోబాల్ పోటీలలో గుంటూరు ఈస్ట్ మండలానికి చెందిన ఉపాధ్యాయులు జిల్లా స్థాయిలో గెలుపొంది రాష్ట్రస్థాయి కి చేరుకోవడం అభినందనీయమని డిసిఇబి సెక్రటరీ శ్రీ ఏ తిరుమలేష్, మండల విద్యాశాఖ అధికారి శ్రీ జ్యోతి కిరణ్ అన్నారు. ఈ ఉపాధ్యాయులు పట్టుదలతో మండల స్థాయి నుండి డివిజన్ స్థాయికి మరల డివిజన్ స్థాయి నుండి జిల్లా స్థాయికి గెలుపొంది రాష్ట్రస్థాయికి వెళ్లడం శుభపరిణామని అదేవిధంగా జనవరిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా గెలుపొందాలనే ఆకాంక్షను వెల్లడించారు. ఈ సందర్భంగా గెలిచిన ఉపాధ్యాయులకు కప్పును అందించి అభినందించారు. మహిళా ఉపాధ్యాయులు రాష్ట్ర ప్రభుత్వం ఆదరించి ఈ ప్రోగ్రాం నిర్వహించినందుకు రాష్ట్ర విద్యాశాఖకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోచ్ గా వ్యవహరించిన శ్రీమతి శాంతి తదితర సీనియర్ పీడీలు పాల్గొన్నారు.

## దేహం ఆరోగ్యంగా ఉంటేనే చదువాస్తోంది

సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ బాలకోటయ్య



మంగళగిరి మేజర్ న్యూస్ : పరిసరాల పరిశుభ్రతతో పాటు దేహం కూడా ఆరోగ్యంగా ఉంటేనే మంచి ఆలోచనలు, మంచి చదువు వస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య స్పష్టం చేశారు. ఆదివారం గుంటూరు జిల్లా మంగళగిరిలోని సోషల్ వెల్ఫేర్ బాలికల, బాలుర హాస్టల్స్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లల సంఖ్య, మెనూ అమలు, భద్రత, చదువు వంటి అంశాలపై విద్యార్థులతో చర్చించారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రవ్యాప్తంగా నాయుడు ప్రారంభించిన ముస్తాబు కార్యక్రమం అవశ్యకతను తెలిపారు. బట్టలు శుభ్రంగా ఉండాలని, తల దువ్వుకోవాలని, గోళ్ళు తీసేయాలని ఇలా శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకుంటే మనస్సు ప్రశాంతంగా ఉంటుందని, చికాకులు ఉండవని వివరించారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్ళ నుంచి కూడా ఎందరో ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు అయ్యారని వివరించారు. హాస్టల్స్ లో ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని బాలకోటయ్య విద్యార్థులను కోరారు.

## కవి మండే సుబ్రహ్మణ్య కు గోదావరి పురస్కారం



పొన్నూరు మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో బంకిమ్ చంద్ర చటర్జీ రచించిన వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీ కందుకూరి వీరేశలింగం ఆస్తిక కళాశాల వై జంక్షన్ డిగ్రీ ప్రాంగణము నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ విశ్వ సాహితీ కళావేదిక సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన జాతీయ శతాధిక కవి సమ్మేళనం గోదావరి కవితా తరంగాలు వారి ఆహ్వానం మేరకు ఉమ్మడి గుంటూరు జిల్లా, అమృతలూరు మండలం, బోడపాడుకు చెందిన ప్రముఖ ఉత్తమ కవి, తెలుగు తేజం, సాహితీ రత్న బిరుదాంకితులు మండే సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. "నాన్నే నా దైవం" అనే తన స్వీయ కవిత గానం చేసి రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన సుమారు 200కు పైగా కవులలో తెలుగు భాషా సాహిత్యంలో నాన్న యొక్క గొప్పతనాన్ని తెలియజేసి సుస్థిర స్థానాన్ని నిలిపి అందరి హృదయాలను ఆకట్టుకుని ప్రత్యేకమైన ఆదరణ పొందారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ గ్రహీత గజల్ శ్రీనివాస్ శాసనసభ్యులు భక్తుల బలరామకృష్ణ పాల్గొనగా సంస్థ చైర్పర్సన్ కొల్లి రమావతి తదితరుల చేతుల మీదుగా ప్రముఖ కవుల సమక్షంలో ఘన సాహితీ సత్కారం పొందారు. ఈ విషయం తెలిసిన బంధుమిత్రులు ఆత్మీయులు తదితరులు ఆయనను అభినందించారు.

# గాంధీజీ పేరు తొలగించడం హేయమైన చర్య



పెదకాకాని మేజర్ న్యూస్ : గ్రామీణ ఉపాధి పథకం స్వరూపాన్ని మార్చేయటం అత్యంత దారుణమని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సిపిఎం నాయకులు పేర్కొన్నారు ఈ సందర్భంగా పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ సిపిఐ (ఎం) మండల కార్యదర్శి నన్నపనేని శివాజీలు మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ పేరును ఉపాధి హామీ పథకం నుండి తొలగించి వికసిత భారత్ జీ రామ్ జి బిల్లుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపటం గాంధీజీని అవమానపరచటవే ఁన్నారు. చట్టం నుంచి మహాత్ముని పేరును తొలగించటం హేయమైన చర్యగా పేద ప్రజలు కష్టపడి సాధించిన హక్కుపై ప్రభుత్వం దాడి చేస్తుందన్నారు, గతంలో కేంద్ర ప్రభుత్వం 100 శాతం నిధులు ఇచ్చేదని కొత్త చట్టం ప్రకారం ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు 40 శాతం అని కేటాయించటం వల్ల రాష్ట్ర ప్రభుత్వాలపై నిధుల భారం పడటం వల్ల పేద రాష్ట్రాలు ఈ పథకాన్ని అమలు చేయలేవని పేదలకు పనులు లేక అవస్థలు పడతారన్నారు ఈ చట్టం వల్ల ఉపాధి హామీ పథకం క్రమంగా కనుమరుగయ్యే ప్రమాదం దాగి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు, ఉపాధి సాధించేందుకు పేద ప్రజలు కష్టపడి సాధించిన హక్కుపై ప్రభుత్వం దాడి చేస్తుందని విమర్శించారు రైతులు వ్యవసాయ కార్మికుల మధ్య ఘర్షణ సృష్టించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు భూమిపై నియంత్రణ హక్కులు ఉన్న వారిని మెప్పించడానికి కొన్ని నిబంధనలు తెచ్చారన్నారు వ్యవసాయ పనులకు కూలీలు అందుబాటులో ఉండేలా చేస్తామనేది వచ్చి మోసమేనన్నారు, మహాత్మా గాంధీ గౌరవార్థం ఉపాధి హామీ పథకానికి పెట్టిన పేరును శాశ్వతంగా ఉంచాలని సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించడంతోపాటు ఉపాధి కూలీలకు భద్రత కల్పించాలని వేసవి సమయంలో గుడారాలు వేయడంతోపాటు మజ్జిగ త్రాగునీరు ఫస్ట్ ఎయిడ్ బాక్సులు లాంటి సౌకర్యాలు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి రెంటాల కుమారి కోటిపల్లి సత్యనారాయణ బొట్టు శ్రీనివాసరావు సోనా రాజు దర్శి లింగారావు రామిశెట్టి శ్రీనివాసరావు గోపి సుబ్బారావు ధనరాజు మస్తాన్ జానీ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ





పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : పట్టణంలోని పోలీస్ స్టేషన్ సెంటర్ లో, ఆర్టీసీ డిపో వద్ద, వైసీపీ కార్యాలయం, పేరిరెడ్డి పెట్రోల్ బంకు వద్ద, రైల్వే స్టేషన్ సమీపాన, శివాలయం, బ్రహ్మంగారి దేవాలయం వద్ద వృద్ధులకు, వైసీపీ మాదాల కిరణ్ ఆధ్వర్యంలో యాచకులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా సాయిబాబా గుడి వద్ద స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయం వద్ద భిక్షాటన చేస్తున్న వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చలికాలం కావడం వృద్ధులు, యాచకులు చలితో పడుతున్న ఇబ్బందులను గుర్తించి వారికి 50 దుప్పట్లను అందజేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలన్నదే తన అభిమతమని ఆయన పేర్కొన్నారు. వృద్ధులు చలి నుండి కాపాడుకోవడానికి తనవంతుగా దుప్పట్లు అందజేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ నిరుపేదలకు సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శెట్టుపల్లి పూర్ణ, మందా సుధీర్, పట్టణ ప్రముఖ అడ్వకేట్ ధార చెన్నయ్య, చిట్టిపోయిన నరసింహారావు, 123 జానీ, షేక్ యాసిన్, వెంకటరెడ్డి, వెంకట్రావు తదితర వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడు దేశం పట్ల దేశభక్తి కలిగి ఉండాలి అంటున్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవి







వినుకొండ మేజర్ న్యూస్ : ప్రతి పౌరుడు దేశం పట్ల దేశభక్తి కలిగి ఉండాలని ప్రభుత్వ చీఫ్ విప్ తెలియజేశారు నేటి యువతను సంస్కృతి సాంప్రదాయాలు అలవరిస్తూ భావితరాల పౌరులుగా తీర్చిదిద్దడంలో ఆర్ఎస్ఎస్ చేస్తున్న సేవ అభినందనీయమని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు కొనియాడారు. స్థానిక నరసరావుపేట రోడ్డులోని ఎన్ఎస్పి మైదానంలో ఆదివారం జరిగిన హిందూ సమ్మేళనం సభకు చీఫ్ విప్ జీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఎంతో ఉపయోగకరమని, ప్రతి పౌరుడు దేశభక్తితో బలంగా ముందుకు వెళ్లాలని నినాదంతో ముందుకు వెళుతున్న ఆర్ఎస్ఎస్ ను ఆయన అభినందించారు. కులాంతరం లేని సమాజం కోసం హిందుత్వంలో గొప్ప మార్పులు తీసుకురావటం సంతోషకరబద్దారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ ఇన్ని ఏళ్ల పాలనలో మతకల్లోలాలు, మత గొడవలు లేకుండా హిందువుల తో పాటు, ముస్లిం క్రైస్తవులకు కూడా ఎన్డీఏ ప్రభుత్వం రక్షణ కల్పించింది అన్నారు. పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ప్లాస్టిక్ రహిత సమాజాన్ని స్థాపిద్దాం అనే నినాదంతో ఆర్ఎస్ఎస్ ప్రచారం చేస్తూ అందించిన సేవలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జీడిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, ఆర్ఎస్ఎస్ నాయకులు, హిందూ సమ్మేళనం సమితి నిర్వాహకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యోగ ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు

నరసరావుపేట మేజర్ న్యూస్ : శ్రీ వేంకటేశ్వర యోగ సేవా కేంద్రం నరసరావుపేట శాఖ రావిపాడు రోడ్ ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ ఆదివారం ఉచిత యోగ శిక్షణ శిబిరం 28 రోజుల శిక్షణ పూర్తి చేసుకొని ముగింపు ఆనంద మహోత్సవం జరిగినది. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు ప్రధాన యోగాచార్యులు డాక్టర్ ఆతుకూరి వేంకటేశ్వర యోగి గురూజీ చరవాణి ద్వారా లైవ్ లో యోగ ద్వారా బుద్ధి బలం వృద్ధి చెందుతుందని శారీరక దృఢత్వంతో మానసిక వికాసం తో పాటు రోగనిరోధక శక్తి పెరిగి రోగాల బారిన పాడకుండా కాపాడుతుందని కాబట్టి ప్రతిరోజు యోగం క్రమం తప్పకుండా చేయాలని ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా యోగా సభ్యులందరి చేత ధ్యానంచేయించి ధ్యానం చేయడం వలన కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గంగూరి శ్రీనివాసరావు, తెల్లప్రోలు సుభాష్ చంద్రబోస్ బిఎస్ఎన్ఎల్. మేనేజర్. గుంటుపల్లి చంద్రశేఖర్ మోదుగుల శ్రీనివాసరావు చింతలపూడి సాలిరెడ్డి లాయర్ మోదుగుల ఆరోగ్య చౌదరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా మరియు శిబిర నిర్వాహక బోధక యోగాచార్య లు జల్లి శ్రీనివాసరావు నందనయోగి ఫుల్ ప్రజెంట్ అయిన వారికి మరియు శ్లోకాలు రాసి అప్పజెప్పిన వారికి ప్రతిభా పుష్కారాలను అందజేసి గురుదక్షిణగా ప్రతి రోజు 30 ని"లు యోగాసనాలు ధ్యానం సూర్య నమస్కారాలు చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలియజే శారు. ఈ కార్యక్రమంలో మోదుగుల శ్రీనివాస రావు, చింతలపూడి సాలి రెడ్డి బృందం భక్తి పాటలను పద్యాలను ఆలపించా రు సహాయ గురువులుగా బండి కొండారెడ్డి, కంచేటి వెంకట్రావు, రాగిడి నాగ లక్ష్మయ్య మరియు యోగాభ్యాసకులు అందరూ పాల్గొని కార్యక్ర మాన్ని విజయవంతం చేశారు అతిథులను సత్కరించుకొని యోగ ప్రసాదాన్ని అందరికీ అందించారు.

# ఇరికేపల్లి లో వైభవంగా సెమీ క్రిస్మస్ వేడుకలు.-క్రిస్మస్ శోభ తో నిండిపోయిన తెలుగు బాప్టిస్ట్ చర్చి



క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న పాస్టర్లు,సంఘ పెద్దలు



వేడుకల్లో భాగంగా క్యాండిల్స్ తో క్యారెల్స్ నిర్వహిస్తున్న క్రైస్తవ సోదరులు

**దాచేపల్లి, (మేజర్ న్యూస్).** ఈ నెల 25న క్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పండుగ సందర్భంగా పల్నాడు జిల్లా దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలోని ఇరికేపల్లి లో సెమీ క్రిస్మస్ వేడుకలు వైభవంగా జరిగాయి.శనివారం రాత్రి తెలుగు బాప్టిస్ట్ చర్చి ఆవరణలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలు అంబరాన్నంటాయి.రంగురంగుల విద్యుత్ దీపాల వెలుగులో క్రీస్తు జన్మదినం నకు సంబంధించిన భక్తి గీతాలు,దైవ జనులు అందించిన అద్భుతమైన క్రిస్మస్ సందేశాలతో తెలుగు బాప్టిస్ట్ చర్చి ఆవరణ క్రిస్మస్ శోభ తో నిండిపోయింది.దైవజనులు, బైబిల్ కాలేజీ ప్రిన్సిపాల్ కత్తి విజయ్ కుమార్ అందించిన క్రిస్మస్ సందేశం సెమీ క్రిస్మస్ వేడుకలకు హాజరైన క్రైస్తవ సోదరులను ఆకట్టుకుంది.అనంతరం స్థానిక చర్చి పాస్టర్ తగరం ప్రేమయ్య,దైవజనులు విజయ్ కుమార్ , ఇంటిలిజెన్స్ ఎస్ ఐ కూచిపూడి మోహన్ రావు,స్థానిక సంఘపెద్దలు కలిసి క్రిస్మస్ కేక్ ను కట్ చేశారు.ఈ సందర్భంగా సెమీ క్రిస్మస్ వేడుకలకు హాజరైన అందరూ లైట్లన్ని ఆపివేసి క్యాండిల్ సర్వీస్ నిర్వహించి క్రీస్తు ఏసు పుట్టుక ను లోకానికి చాటి చెప్పారు.ఈ సందర్భంగా సెమీ వేడుకలకు హాజరైన క్రైస్తవ సోదరులు ఒకరికొకరు సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అనంతరం వేడుకలకు హాజరైన క్రైస్తవ సోదరులు, భక్తులందరూ ప్రేమ విందు స్వీకరించి పాస్టర్ ప్రేమయ్య చివరి ప్రార్థన దేవుడి ఆశీర్వాదం తో సెమీ క్రిస్మస్ వేడుకలు ముగిసాయి.ఈ వేడుకల్లో దైవ జనులు డాకూరి ప్రభుదాస్, పలువురు పాస్టర్లు , సంఘపెద్దలు నాగెండ్ల రత్నం,నాగెండ్ల యాకోబు,పత్రా రమేష్, మాతంగి రాంబాబు,నాగెండ్ల మధుసూదనరావు,ఇతర పెద్దలు పత్రా ఆనందరావు,ఉపాధ్యాయులు నాగెండ్ల యేషయ్య,అడెపు యాకోబు,నాగెండ్ల జయనందరావు,తగరం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.చర్చి కి అలంకరించిన మిరుమిట్లు గొలిపే విద్యుత్ దీపాలు భక్తులను అలరించాయి.

# రెండు చుక్కలతో పోలియో వ్యాధికి దూరం మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక



**తెనాలి, మేజర్ న్యూస్ :** చిన్నారులకు రెండు పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియోవ్యాధి బారిన పడకుండా చూసుకోవచ్చని మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక తెలిపారు. స్థానిక నాజరు పేటలోని ఆలపాటి వెంకట్రామయ్య మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాలలో జాతీయ పోలియో నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మున్సిపల్ కమిషనర్ జాగారపు రామ అప్పలనాయుడు మున్సిపల్ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు తదితరులతో కలిసి ఆమె చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం పట్టణంలోని ఐతానగర్ ,కొత్తపేట చెంచుపేట తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాలను వైద్య శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక మాట్లాడుతూ గతంలో ఎంతోమంది చిన్నారులు పోలియో వ్యాధి బారిన పడే వారిని, పోలియో వ్యాధిని నిర్మూలించేందుకు ప్రభుత్వం దశలవారీగా పోలియో నిర్మూలనకు పోలియో చుక్కలు వేయడం ద్వారా పోలియోను పూర్తిగా నిర్మించగలిగామని అన్నారు. మున్సిపల్ కమిషనర్ జాగారపు రామ అప్పలనాయుడు మాట్లాడుతూ పట్టణంలో మొత్తం 62 పోలియోకేంద్రాలను ఏర్పాటు చేయటం జరిగిందని దానితోపాటు బస్టాండ్, రైల్వే స్టేషన్లో కూడా ప్రత్యేక పోలియో కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పట్టణంలోని మారుమూల ప్రాంతాలతో సైతం అందరి చిన్నారులకు పోలియో చుక్కలు వేసేందుకు మొబైల్ టీములు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు మాట్లాడుతూ పట్టణంలో సుమారు 10,449 మంది 0- 5 సంవత్సరాల లోపు పిల్లలు ఉన్నారని, అందరికీ పోలియో చుక్కలు వేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. పోలియో వ్యాధిని దాదాపు నిర్మూలించగలిగామని, భవిష్యత్తులో చిన్నారులు పోలియో బారిన పడకుండా పోలియో చుక్కలు ఉపయోగపడతాయని అన్నారు. 95.08. శాతం పూర్తైనట్లు తెలిపారు. నందుల పేట అర్బన్ హెల్త్ సెంటర్లో ఉన్న పోలియో కేంద్రంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈరుగుల అన్నపూర్ణ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఈరుగుల అన్నపూర్ణ మాట్లాడుతూ తెనాలి డివిజన్లో అన్ని పట్టణ,గ్రామాల్లో పోలియో చుక్కల కేంద్రాల ఏర్పాటు చేయడం జరిగిందని, ఆదివారం పోలియో కేంద్రంతో పాటు మరో రెండు రోజులపాటు ఇంటింటికి తిరిగి చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని అన్నారు. నూరు శాతం మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఐతానగర్ ఎన్ఎస్ఎస్ఎన్ హై స్కూల్లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో కౌన్సిలర్ గద్దేటి సురేంద్ర, కోగంటి శివయ్య మున్సిపల్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రంలో కౌన్సిలర్ మానసారెడ్డి పాల్గొనగా కార్యక్రమంలో గంగానమ్మపేట యుపి హెచ్ సి వైద్యాధికారిణి డాక్టర్ దేవరపల్లి సుభాష్ రమాదేవి, నందుల పేటయుపిహెచ్ సి వైద్యాధికారిణి డాక్టర్ వేముల ప్రియాంక, డిపిఎమ్ఓ జంగం శ్యామ్, ఆరోగ్య విస్తరణాధికారి అందెబాలచంద్రమౌళి, సబ్ యూనిట్ అధికారిశ్రీకంఠ ఉమాకాంత్, డీఎస్ఓ సుబ్బారెడ్డి , హెల్త్ విజిటర్ దాసరి విజయకుమారి, మైలా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# పేదలతో పెన్నీ మినిస్ట్రీస్ లో సెమీ క్రిస్టమస్ వేడుకలు




**తెనాలి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెదరావూరు పెన్నీ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సేవాసంస్థ సెమీ క్రిస్టమస్ వేడుకల్లో భాగంగా ఆదివారం పేదలతో ఘనంగా నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపకులు, సినీదర్శకుడు దిలీప్ రాజా నిరుపేదలకు, దీర్ఘకాల వ్యాధిగ్రస్తుల కు నూతన వస్త్రాలు, నిత్యావసరాలను పంపిణి చేశారు. ఈసందర్భంగా జరిగిన సమావేశానికి సంస్థ డైరెక్టర్ ప్రదీప్ దోనేపూడి అధ్యక్షత వహించారు. నిన్నువలే నీపొరుగువారిని ప్రేమించమని క్రీస్తు బోధనల్లో ఉన్నాయని దిలీప్ రాజా చెప్పారు. పేదలకు సహాయం చేయడంలోనే నిజమైన క్రిస్టమస్ అంతర్లీనంగా వుందని ఆయన పేర్కొన్నారు. సంస్థ డైరెక్టర్ ప్రదీప్ దోనేపూడి మాట్లాడుతూ ఇరవై ఐదేళ్లుగాపెన్నీ మినిస్ట్రీస్ సచ్ఛంద సేవాసంస్థ కుష్టుగోగులకు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు, వితంతువులకు, నిరుపేదలకు సహాయం చేస్తుశీదని చేస్తోశీదని తెలిపారు. కార్యక్రమశీలో పలువురు దీర్ఘకాల వ్యాధిగ్రస్తులు పాల్గొన్నారు .

# చిన్నారి దీక్ష చౌదరిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే యరపతినేని



**మాచవరం మేజర్ న్యూస్ :** మాచవరం మేజర్ పంచాయతీలోని టిడిపి మాజీ మండల కన్వీనర్, మాచవరం మండల క్లస్టర్ ఇంచార్జ్ ఎడ్లపల్లి రామారావు తనయుడు ఎడ్లపల్లి పాండురంగారావు స్వాతి కుమార్తె చిన్నారి దీక్ష చౌదరిని గురజాల నియోజకవర్గం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆదివారం ఆశీర్వదించారు. మునుసుబు కళ్యాణ మండపంలో ఎడ్లపల్లి ఆదినారాయణ, అచ్చమ్మ మనమరాలును ఆశీర్వదించిన ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తో పాటు టిడిపి మండల కన్వీనర్ బడిగుంచల వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొక్కెర అంజమ్మ వీరస్వామి, పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కొల్లి కృష్ణమూర్తి, మాచవరం మాజీ ఎంపీటీసీ చల్లపల్లి నరసింహారావు, పుసులూరి రామయ్య, ఎడ్లపల్లి సాంబయ్య, సిహెచ్ నరసింహారావు, మాలపాటి మల్లయ్య, మహాకూటమి నాయకులు మండలంలోని అన్ని గ్రామాల టిడిపి నాయకులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.జ

# పోలియో రహిత సమాజ స్థాపనే లక్ష్యం



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** అర్తిమళ్ల రమేష్ పోలియో రహిత సమాజ స్థాపనే లక్ష్యమని, అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా తెదేపా కార్యదర్శి అర్తిమళ్ల రమేష్ అన్నారు. ఆదివారం పెదకూంాపాడు నాగమల్లేశ్వరస్వామి ఆలయం వద్ద లగడపాడు బస్టాప్లో తెదేపా మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, పెదకూరపాడు సీహెచ్సీ డైరెక్టర్ అంద్ర ప్రసాద్ తో కలసి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. నిండైన జీవితానికి రెండు చుక్కలే బలమన్నారు. పోలియో వంటి ప్రాణాంతక వ్యాధులను పూర్తిగా నిర్మూ లించాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పేర్కొన్నారు. పోలియో రహిత సమాజం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని ఆయన కోరారు.

# పోలియో రహిత సమాజ స్థాపనకు కృషి చేయాలి



**తెనాలి, మేజర్ న్యూస్ :** పోలియో కార్యక్రమంలో రోటరీ క్లబ్ తెనాలి వైకుంటపురం సభ్యులు పాల్గొన్నారు. తెనాలి బస్ స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన పోలియో కేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. పోలియో వ్యాక్సిన్ కి రోటరీ బిల్ గేట్స్ ట్రస్ట్ తో కలిసి అందించే సహకారాన్ని తెలియజేశారు. ఈ వ్యాక్సిన్ వల్ల ప్రపంచ దేశాలలో మంచి ఫలితాలు వచ్చాయన్నారు. మన భారతదేశంలో ఒక్క కేసు కూడా లేకుండా నివారణ అయినట్లు చెప్పారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు నల్లూరు వెంకటేశ్వర్ రావు, రోటరీ 3150 అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ చంద్, కార్యదర్శి గుమ్మడి వెంకటనారాయణ, ప్రెసిడెంట్ ఎలెక్ట్ గుమ్మడి సరోజ్ బాబు(ప్రసాద్) సెక్రటరీ ఎలెక్ట్ మల్లాది అర్జున్, కొల్లి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో 95% పల్స్ పోలియో పూర్తి. డాక్టర్ ప్రసాద్ రావు



**మాచవరం , మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలో 95 శాతం పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారం పూర్తి అయిందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ప్రసాద్ అన్నారు.మాచవరం మండలం లోని వేమవరం గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి మాచవరం మండల బిజెపి కన్వీనర్ పెరుగు రామయ్య , బిజెపి మండల ప్రధాన కార్యదర్శి షేక్ సైదా, మాచవరం మండలం జనసేన అధ్యక్షుడు బొమ్మరెడ్డి శీనివాసరావు డాక్టర్ హనుమంతు, గంగిరెడ్డిపాలెంలో యరా సీ నరేంద్ర, పిల్లుట్లగ్రామ సర్పంచ్ ఎల్. శివపార్వతి సాంబశివరావు, అన్ని గ్రామాల్లో టిడిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రభుత్వ వైద్య అధికారులు, వైద్య శాఖ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన పల్స్ పోలియో



**యడ్లపాడు, మేజర్ న్యూస్:** మండలపరిధిలోని బోయపాలెం గ్రామంలో పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కామినేని సాయిబాబు ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ రాజ మహమ్మద్, మండల పార్టీ మైనార్టీ అధ్యక్షులు షేక్ బుడే, షేక్ నాగూర్ వలి, షేక్ అల్లా బక్షు, షేక్ మహమ్మద్ పాల్గొన్నారు. అంగనవాడి టీచర్లు, ఆశా వర్కర్లు కూడా కార్యక్రమంలో భాగమయ్యారు.శిశువుల ఆరోగ్య సంరక్షణలో భాగంగా పోలియో నిర్మూలన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.

# చిన్నారుల ఆయువు పల్స్ పోలియో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** ప్రాణాంతకమైన పోలియోను పారదోలి, చిన్నారుల ఆయువుకు పల్స్ పోలియో ఆరోగ్య ప్రధాయనిగా మారిందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పా రు. ఆదివారం మండలంలోని వెల్దుర్తి, ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో శిబిరాలను సందర్శించి, పిల్లలకు పోలియో వాక్సిన్ చుక్కలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., సమాజంలో పోలియో మహమ్మారి నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నాయని వివరించారు. పోలియో వంటి రుగ్మతలపై ఉద్యమించడం వంటి చర్యలు మంచి ఫలితాలను ఇస్తోందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురజాల జీపిసి కాలనీ లో ముమ్మరంగా పల్స్ పోలియో



**గురజాల మేజర్ న్యూస్:** గురజాల జేపీసీ కాలనీ లో పల్స్ పోలియో కార్యక్రమం ఉదయం 6 గంటల నుంచి ప్రారంభమైంది ఐదేళ్ల లోపు ఉన్నారు అందరికీ ఏఎన్ఎంలు ఆశావ కార్యకర్తలు పోలియో చుక్కలు వేశారు గ్రామాల్లోని బూతుల వద్ద తల్లిదండ్రులు తమ పిల్లలతో బారులు తీరారు పోలియో నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఐదేళ్ల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు మందు వేయించాలని సిబ్బంది కోరారు ఇందులో సిబ్బంది ఎస్.కె దుర్భేష ఏఎన్ఎం కే జ్యోతి ఆశ వర్కర్ కే సీత ఆశ వర్కర్ కే శేషమ్మ ఎడబ్ల్యూడబ్ల్యూ పాల్గొన్నారు ఇందులో భాగంగా 19వ వార్డు కౌన్సిలర్ కత్తి రవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పోలియో నిర్మూలనకు సహకరించాలని ప్రతి ఒక్కరూ పల్స్ పోలియో చుక్కలు వేయించుకోవాలని కోరారు.

## పట్లవీడులో పల్స్ పోలియో కేంద్రం ప్రారంభం చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన బీసీ కొండలు



**వెల్దుర్తి, మేజర్ న్యూస్** :ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని వెల్దుర్తి మండలం పట్లవీడు గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు బీసీ కొండలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్లవీడు గ్రామంలో ఐదు సంవత్సరాలలోపు పిల్లలు మొత్తం 130 మంది ఉన్నారని తెలిపారు. ప్రతి ఒక్క చిన్నారి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించుకోవాలని ఆయన కోరారు. ఏవైనా కారణాల వల్ల మిగిలిపోయిన పిల్లలను గుర్తించి ఈ నెల 22, 23 తేదీల్లో సోమవారం, మంగళవారం ఇంటింటి సర్వే నిర్వహించి ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. పోలియో చుక్కల రూపంలో ఇచ్చే ఈ రెండు చుక్కలు చిన్నారుల్లో అంగవైకల్యాన్ని నివారించి, పోలియో వ్యాధి నుండి రక్షణ కల్పిస్తాయని ఆయన వివరించారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బత్తుల ఏడుకొండలు, ఏఎన్ఎం ఎల్. కోటేశ్వరమ్మ, కే. పద్మ, ఎం. పద్మ, బి. కోటేశ్వరమ్మతో పాటు పలువురు నాయకులు, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు పెదకాకానిలో జగన్ జన్మదిన వేడుకలు



**పెదకాకాని మేజర్ న్యూస్ :** నేడు మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవశీ సందర్భంగా పెదకాకాని మండ ˇలం వెనిగండ్ల గ్రామంలో జరగబోతున్న రక్తదాన శిబిరాన్ని అదేవిధంగా వైయస్సార్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ జరగబోవు క్రికెట్ గ్రౌండ్ ని మరియు ఏర్పాట్లను శనివారం పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ పరిశీలించారు ఈ సందర్భంగా అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలలో మండల పరిధిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు పెదకాకాని మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడియాల మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పండగ లాంటిదని ఈ వేడుకలలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## నేడు పెదకాకాని మండలంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ల పర్యటన



**పెదకాకాని మేజర్ న్యూస్ :** పొన్నూరు నియోజకవర్గ శాసన సభ్యులు మరియు సంగం డెయిరి చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ఆదివారం పెదకాకాని మండలంలో పర్యటించనున్నట్లు పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ తెలిపారు సాయంత్రం 6.00 గంటల పెదకాకాని మండలం, పెదకాకాని గ్రామం జ్యోతినగర్ ఏరియాలో జ. జ రోడ్డు మరియు కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం సాయంత్రం 6.30 ని. లకు పెదకాకాని మండలం పెదకాకాని గ్రామం అంబేద్కర్ నగర్ ఏరియాలో సెమీ క్రిస్టమస్ వేడుకలలో పాల్గొంటారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమాలలో కూటమి శ్రేణులు పాల్గొనవలసిందిగా కోరారు.

# నరసరావుపేటలో హోరెత్తుతున్న జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు నియోజక వర్గంలో పలు సేవా కార్యక్రమాలు










**నరసరావుపేట మేజర్ న్యూస్** :రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా నరసరావుపేట లో పల్నాడు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వందలాదిమంది కార్యకర్తల నడుమ జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారీ కేక్ ను కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి 54వ జన్మదిన వేడు కలు నియోజకవర్గంలో ప్రజలు ఘనంగా ఒక పండుగలాగా నిర్వహించుకోవడం జరిగింది. నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమా లు నిర్వహించారు. జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం, ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు పంపిని, అనా ధాశ్ర మంలో పిల్లలకు అన్నదాన కార్యక్రమం. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మెగా రక్త దాన కార్యక్రమానికి యువత భారీగా హాజర య్యారని ,సుమారు 80 మంది దాకా యువత రక్తదాన శిబిరంలో పాల్గొన్న రు. నియోజక వర్గంలో యువత ఒకరోజు ముందు నుంచే జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వ హించుకోవడం జరిగిందన్నారు. నియోజక వర్గంలోని సుమారు 10 గ్రామాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. గత జగన్ మోహన్ రెడ్డి పాలనను, ప్రస్తుత చంద్ర బాబు నాయుడు పాలనను ప్రజలు పోల్చి చూసుకుంటున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వ పాలనలోనే ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. 2029లో వైయస్ జగన్మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రిగా గెలవడం ఖాయమని నరసరావుపేటలో నేను గెలవడం ఖాయమని డాక్టర్ గోపిరెడ్డి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలియజే శారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు ఎమ్మెల్యే అరవింద్ బాబు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల, రోటరీ క్లబ్ సభ్యులు





**నరసరావుపేట మేజర్ న్యూస్** :పల్నాడు జిల్లా నరసరావుపేట ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో ఆదివారం పల్స్ పోలియో డే సందర్భం గా పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల లోపు చిన్న పిల్లలకు పల్స్ పోలియో రెండు చుక్కలు వేసిన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, రాష్ట్ర గ్రంథాల సంస్థ చైర్మన్ గోనుగుంట కోటేశ్వరరావు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, రోటరీ క్లబ్ సభ్యులు పల్స్ పోలియో వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భారతదేశం పోలియో రహిత దేశమని,కొన్ని దేశాల్లో పోలియో ఇప్పటికీ ఉందనీ, మళ్ళీ తిరిగి రావచ్చనీ, మీ పిల్లలకు రక్షణ కల్పించడంలో ఎలాంటి తప్పులు చేయవద్దనీ, పోలియో మోతాదులు ప్రతిసారి ఇవ్వండనీ, పోలియోపై విజయం సాధించడంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు తోడ్పడండనీ, జీరో నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు ఇప్పించండనీ, నిండు జీవితానికి రెండు చుక్కలు పోలియో డ్రాప్స్ వేయాలని, పల్నాడు జిల్లా లో పి.ఏ.సి.లు, యు.పి.హెచ్.సి.లు మొత్తం సుమారు 72 ఉన్నాయని, నరసరావుపేట పట్టణంలో ఐదు అర్బన్ హెల్త్ సెంటర్లు ఉన్నాయని, పట్టణంలో సుమారు 47 పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు నరసరావుపేట నియోజకవర్గం ఇన్చార్జి సయ్యద్ జిలాని, జనసేన పార్టీ పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి షేక్ అద్రుఫ్, రాష్ట్ర బులియన్ మార్కెట్ అధ్యక్షులు కపిలవాయి విజయ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా, రోటరీ డిస్టిక్ పి.డి.జి. తాళ్ల రాజశేఖర్ రెడ్డి, రోటరీ క్లబ్ అధ్యక్షులు షేక్ కరీం మొహిద్దిన్, రోటరీ క్లబ్ డైరెక్టర్లు ఎస్.కె. జిలాని మాలిక్, మేళ్లచెరువు సుమిత్ర కుమార్,పాశం కృష్ణారావు, జమ్ముల రాధాకృష్ణ, మురారి శెట్టి వెంకటేశ్వరరావు, దివ్వెల సురేష్, పోటు అచ్యుత్, రాయల శ్రీనివాసరావు, పులిపాటి రమేష్, కొత్తూరి ఆంజనేయులు, లింగ ఆంజనేయులు, మోహన్ రావు, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ డి.ఎం.హెచ్.ఓ. రవి, ఉమ్మడి జిల్లాల రీజినల్ డైరెక్టర్ శోభారాణి, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ ప్రసూన,డిస్టిక్ ఇమ్యూనిజెషన్ ఆఫీసర్ రాంబాబు,డాక్టర్ హనుమకుమార్, డాక్టర్ షాహిద్, హెల్త్ అసిస్టెంట్ ఎస్.కిరణ్ కుమార్,ఏ.ఎన్.ఎం.లు అరుణకుమారి, బి.రజిని,ఏ. మరియమ్మ, తదితరులు పాల్గొన్నా ఈ కార్యక్రమానికి ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల మరియు రోటరీ క్లబ్ సభ్యులు పర్యవేక్షణ చేయడం జరిగింది.



# మండలంలో 95% పల్స్ పోలియో పూర్తి. డాక్టర్ గుర్రం కృష్ణ కాంత్



**పిడుగురాళ్ల , మేజర్ న్యూస్:** పట్టణంలో 95 శాతం పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారం పూర్తి అయిందని స్నేహ పిల్లల ఆసుపత్రి వైద్యులు డాక్టర్ గుర్రం కృష్ణకాంత్ తెలిపారు. పిడుగురాళ్ల పట్టణంలోని పిల్లుట్ల రోడ్లో గల స్నేహ ఆసుపత్రి నందు పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ గుర్రం కృష్ణ కాంత్ పాల్గొని కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు పుట్టిన ప్రతి బిడ్డకు ఐదేళ్లపాటు తప్ప సరిగా ఈ పోలియో చుక్కలు వేయించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త జూలకంటి సుబ్రహ్మణ్యం,ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రభుత్వ వైద్య అధికారులు, వైద్య శాఖ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఏపీ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షునిగా డోకిపర్తి శ్రీనివాసరావు



**మంగళగిరి మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షునిగా మంగళగిరి కి చెందిన డోకిపర్తి శ్రీనివాసరావు నియమితులయ్యారు. నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా మంగళగిరి ప్రసాద్, ఉపాధ్యక్షులుగా తోట గౌరీ శంకర్, కోశాధికారిగా రేఖ శివరాం, తాడేపల్లి మండల అధ్యక్షులుగా కిలారి నూకరాజు, ఉపాధ్యక్షులుగా రాచకొండ వెంకటేశ్వరరావు, మంగళగిరి పట్టణ అధ్యక్షులుగా జొన్నాదుల వెంకటకృష్ణ, నియోజకవర్గ కార్యదర్శిగా ఎన్ని గంటి వెంకటపతి, తాడేపల్లి పట్టణ కార్యదర్శిగా గంజి వీరాస్వామి, తాడేపల్లి పట్టణ అధ్యక్షునిగా ఉప్పుతోళ్ల ప్రభు రాజు, యువజన అధ్యక్షులుగా వేముల శివ నియమితులయ్యారు. ఆదివారం టిప్పర్ల బజార్ లోని క్లాసిక్ కన్వెన్షన్ హాల్ లో నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు.రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు నేతలతో కలిసి నూతన కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. రాష్ట్ర యువజన అధ్యక్షులు పారేపల్లి మహేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు మాట్లాడారు. గుంటూరు జిల్లాలో అన్ని నియోజకవర్గాలు - మండలాల్లో కమిటీలను నియమించడం జరిగిందన్నారు. బీసీల హక్కుల సాధనా లక్ష్యాలతో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని ప్రతి శాసనసభ నియోజకవర్గంలో అన్ని బీసీ కులాల ప్రజలను ఐక్యం చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గల్లీ నుండి ఢిల్లీ వరకు బీసీల రాజ్యాంగబద్ధ రక్షణ కోసం సమరశీల పోరాటాలు నిర్వహించి ఎన్నో విజయాలను సాధించామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మర క్రాంతి కుమార్ మాట్లాడుతూ డబలింజన్ సర్కారు పాలనలో రాజ్యాంగ, న్యాయపర చిక్కులన్నింటిని అధిగమించి చట్టబద్ధంగా రిజర్వేషన్లు అమలయ్యేలా చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ,రాష్ట్రంలో సమగ్ర కుల గణన జరిపి,రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తి చేసిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు పారేపల్లి మహేష్ మాట్లాడుతూ గుంటూరు జిల్లా వ్యాప్తంగా అన్ని స్థాయిలలో కమిటీలను వేస్తామని, బీసీల సమస్యలపై జాతీయ మరియు రాష్ట్ర కమిటీల పిలుపుల మేరకు బీసీలను పెద్ద ఎత్తున సమీకరించి ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా బీసీ కులాల ప్రజలలో ఎవరికి ఏ ఆపద వచ్చినా ఆదుకుంటామన్నారు. నియోజకవర్గ అధ్యక్షులు డోకిపర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ...మంగళగిరి, తాడేపల్లి పట్టణాలతో పాటు అన్ని మండలాలు,గ్రామాల్లో కమిటీలు వేసి నిర్మాణయుతంగా సంఘాన్ని పటిష్టం చేస్తామన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బాదుగున్నల శ్రీనివాస్,శివరాం బాబాజీ,ఎంబీసీ మూర్తి,మేకా వెంకటేశ్వరరావు, వాకా వెంకటేశ్వరరావు, కొల్లూరు హనుమంతరావు, జిల్లా నాయకులు కోలా అశోక్, అలా శివాజీ,జన్జనం వరప్రసాద్, కిరణ్, కాగితాల స్వాతి, జయలక్ష్మి,దుర్గ, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# హోమియో వైద్యంపై అవగాహన సదస్సు



**తెనాలి మేజర్ న్యూస్ :** వాకర్స్ క్లబ్ తెనాలి 2 ఆధ్వర్యంలో హోమియో వైద్యం పై అవగాహన కార్యక్రమం క్లబ్బు అధ్యక్షులు జాతీయ అవార్డు గ్రహీత శ్రీ వేజళ్ల ఉమామహేశ్వర్ అధ్యక్షతన నిర్వ హించారు. ప్రముఖ వైద్యులు డాక్టర్స్ హెచ్ వెంకటేశ్వర రాజు, డాక్టర్ ఐశ్వర్య, కళావతి పాల్గొని సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షుడు ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ హోమియో వైద్యం అనేది సహజమైన మరియు సురక్షితమైన వైద్య విధానం అన్నారు. హోమియో మందులు దుష్ప్రభావాలు తక్కువగా ఉండటం వల్ల పిల్లలు, వృద్ధులు అందరూ వినియోగించవచ్చు అన్నారు. డాక్టర్ సత్యనారాయణ రాజు మాట్లాడుతూ ఇది శరీరాన్ని మాత్రమే కాకుండా, మనసును కూడా సమగ్రంగా చికిత్స చేస్తుందని, అలర్జీలు, చర్మ వ్యాధులు, జలుబు, తలనొప్పి వంటి అనేక సమస్యలకు హోమియో వైద్యం మంచి గా ఉపయోగపడుతుందని అన్నా రు. శాశ్వతమైన ఫలితాలను అందించే ఒక విశ్వసనీయమైన వైద్య విధాన ం అని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ ఆనందరావు, జి మురహరి రావు, భుజంగరావు, దేవాభక్తుని ఉమామహేశ్వరరావు, అనూరాధ, పద్మ శ్రీ, ప్రసన్నలక్ష్మి, కె. పూర్ణచంద్ర రావు, పలువురు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# జె.కె.ఆర్.ఆధ్వర్యంలో 175 వ రోజుకు చేరిన రిలే నిరసన దీక్ష

**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** భూ సమీకరణ పేరిట అమరావతి రాజధాని రైతులను నమ్మించి, మభ్యపెట్టి లేనిపోని ఆశలు కల్పించి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మోసం చేయాలని చూస్తున్నారని, అప్పనంగా రైతుల భూములు ఆక్రమించి ఆన్లైన్లో రియల్ ఎస్టేట్ పేరిట వ్యాపారం చేయడం సమంజసం కాదని ఆంధ్ర రాష్ట్ర సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు ఆరోపించారు. ఆదివారం నిడుముక్కల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ల్యాండ్ పూలింగ్ పేరిట వారు ఇచ్చే ఎకరం భూమిలోనే పావు ఎకరం 25 సెంట్లు భూమి అభివృద్ధి చేసి రిటర్న్ ఇస్తానని పదేళ్ల క్రితం తీసుకున్న భూములు నేటికీ అభివృద్ధి చేయకపోవడం ఆయన మోస పూర్తి విధానాలకు నిదర్శమని జంజనం కోటేశ్వరరావు విమర్శించారు. ముఖ్యంగా రాజధాని ప్రాంతంలో అనేక మంది రైతులు పూర్వికులు నుండి అనుభవిస్తున్న ఆస్తిని వదులుకునేందుకు ఎవరు సిద్ధంగా లేరని ప్రభుత్వం దీనిపై ప్రత్యేక దృష్టి సారించి రాజధాని ప్రాంతంలో రైతులకు న్యాయం చేయాలని కోరారు. ప్రధానంగా అభివృద్ధి చేసిన ప్రాంతంలో 1250 గజాల భూమితో పాటు ఎకరానికి కోటి రూపాయలు రైతు కూలీలకు పదివేల భత్యం అందించేలా ప్రభుత్వం ముందుకు సాగాలని అన్నారు. గతంలో భూసేకరణ చేసిన సందర్భంలో అనేక మంది రైతులు నేటికీ ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొందని దీనిపై పోరాటం చేస్తున్న ఆంధ్ర రాష్ట్ర సమితి పార్టీపై దాడులకు పాల్పడుతూ బెదిరింపులకు దిగటం సమంజసం కాదని అన్నారు.



రైతుల పక్షాన న్యాయ పోరాటం చేస్తున్న ఏఆర్ఎస్ పార్టీ అధినేత పై ఎన్ని కుట్రలు పండిన ప్రజల పక్షాన ప్రజల తో కలిసి పోరాటాన్ని సిద్ధంగా ఉన్నట్లు ఆయన స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం రాజధాని రైతులకు అన్యాయం చేస్తే వచ్చే ఎన్నికలలో అడ్రస్ లేకుండా పోతుంది అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం మేలుకొని రాజధాని రైతులకు ప్రభుత్వం తగిన న్యాయం చేసే వరకు నా రిలే నిరసన దీక్ష కార్యక్రమం కొనసాగుతూనే ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా అధిక సంఖ్యలో పాల్గొన్న రైతులు ఆయనకు మద్దతు తెలిపారు.

# పల్లెల అభివృద్ధి కూటమి ప్రభుత్వ ప్రధాన ఎజెండా

## - ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్



**పెదకాకాని మేజర్ న్యూస్ :** పల్లెల అభివృద్ధి దేశాభివృద్ధి అని పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు పొన్నూరు నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చడానికి ప్రణాళిక బద్ధంగా పనిచేస్తున్నట్లు తెలిపారు ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తున్నట్లు పేర్కొన్నారు ఆదివారం పొన్నూరు నియోజకవర్గంలోని పెదకాకాని మండలం పెదకాకాని గ్రామం జ్యోతి నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన సిసి రోడ్డు కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ధూళిపాల నరేంద్ర కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు కార్యక్రమం అనంతరం ప్రజల నుండి సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కుక్కల మల్లికార్జునరావు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర బీసీ నాయకులు దర్శి భాస్కరరావు బోయపాటి రామ్మోహన్ కోసూరి పూర్ణచంద్రరావు డాక్టర్ శివాజీ మైనార్టీ నాయకులు షేక్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలిక అత్యాచారం కేసులో నలుగురు నిందితుల అరెస్ట్ నిందితులను నడిపిస్తూ కోర్టుకు తీసుకెళ్లిన పోలీసులు



**మంగళగిరి మేజర్ న్యూస్ :** ఓ మైనర్ బాలికను నిర్మానుష్య ప్రాంతానికి తీసుకువెళ్ళి అత్యాచారం చేసిన ఘటనలో నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు నార్త్ జోన్ డీఎస్పీ సీహెచ్ మురళీకృష్ణ తెలిపారు. ఆదివారం పట్టణ పోలీస్ స్టేషన్ లో జరిగిన మీడియా సమావేశంలో సీఐ కె.వీరాస్వామితో కలసి వివరాలను వెల్లడించారు. పట్టణానికి చెందిన 13ఏళ్ల మైనర్ బాలిక ఈనెల 18వ తేదీ రాత్రి 10 గంటల సమయంలో మంగళగిరి రైల్వే స్టేషన్ లో విచారణ నిమిత్తం రాగా తాడేపల్లి కేఎల్ రావు కాలనీకి చెందిన షేక్ ఖాదర్ భాషా, విజయవాడ సుందరయ్య నగర్ కు చెందిన షేక్ సలీమ్, షేక్ రబ్బానీ లు ఆటోలో ఎక్కించుకుని జాతీయ రహదారి సమీపంలోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకువెళ్లి శారీరకంగా అనుభవించారు. అనంతరం మైనర్ బాలిక ను నగరంలోని లక్ష్మీ నరసింహ కాలనీ చివర నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి షేక్ సలీమ్ శారీరకంగా అనుభవించాడు. అనంతరం అక్కడి నుంచి మైనర్ బాలిక ను తాడేపల్లి కేఎల్ రావు కాలనీ వద్దకు తీసుకువెళ్ళి షేక్ ఖాదర్ బాషా, షేక్ కమల్ సాహెబ్ లు శారీరకంగా అనుభవించారు. అనంతరం షేక్ రబ్బానీ మైనర్ బాలిక ను శారీరకంగా అనుభవించే నిమిత్తం ఆటోలో విజయవాడ తీసుకుని బయలుదేరాడు. మార్గ మధ్యలో బాధితురాలు కేకలు వేయడంతో స్థానికులు ఆమెను రక్షించారు. అనంతరం బాధితురాలు ఇంటికి చేరుకుని జరిగిన విషయాన్ని తల్లికి చెప్పడంతో ఇద్దరూ కలసి పట్టణ పోలీస్ స్టేషన్ కు చేరుకుని ఫిర్యాదు చేసింది. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఉత్తర్వులతో నార్త్ డిఎస్పి మురళీకృష్ణ సారధ్యంలో, మంగళగిరి పట్టణ సీఐ వీరాస్వామి పర్యవేక్షణలో ఎస్ఐ శ్రీహరి తన సిబ్బందితో బృందాలుగా ఏర్పడి ఆదివారం మధ్యాహ్నం నలుగురు నిందితులను మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం డాన్ బోస్కో ఉన్నత పాఠశాల వద్ద చాకచక్యంగా అరెస్ట్ చేశారు. నిందితులను నడిపిస్తూ కోర్టుకు తీసుకెళ్లిన పోలీసులు మైనర్ బాలికలపై అత్యాచారం వంటి ఘోర నేరాలకు పాల్పడే వారికి చట్టం ఎంత కఠినంగా వ్యవహరిస్తుందనే అంశంపై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో గుంటూరు నార్త్ డీఎస్పీ మురళీకృష్ణ ఆధ్వర్యంలో మంగళగిరి టౌన్ సీఐ వీరాస్వామి తమ సిబ్బందితో కలిసి నలుగురు నిందితులను పోలీస్ స్టేషన్ నుండి నడిరోడ్డుపై నడిపిస్తూ న్యాయస్థానానికి తరలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ... మహిళలు, బాలికల భద్రత, రక్షణకు గుంటూరు జిల్లా పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలను ఏ మాత్రం సహించబోమని, ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై చట్టపరంగా అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మహిళలు,మైనర్ బాలికలపై ఎక్కడైనా నేరాలు జరిగినట్లు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్కు గానీ, డయల్ 112 నంబర్ కు గానీ సమాచారం అందించాలని కోరారు.

# పేదల పెన్నిధి, సంక్షేమ సారథి వైయస్ జగన్మోహన్ రెడ్డి

## - అంబటి మురళీకృష్ణ



**పెదకాకాని మేజర్ న్యూస్ :** సంక్షేమ సారథి, మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు పెదకాకానిలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి స్వయంకృషితో అతి చిన్న వయసులోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారని రాష్ట్రంలో సంక్షేమ పథకాలు నేరుగా ప్రతి గడపకు చేరేలా సుపరిపాలన అందించారని రాబోవు రోజుల్లో మరల ఈ రాష్ట్రానికి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిగా చేసుకునే బాధ్యత మన అందరి మీద ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పెదకాకాని మండలం వెనిగండ్ల గ్రామంలో గ్రామ యువజన విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ ప్రారంభించారు పెదకాకాని మండలం వెనిగండ్ల గ్రామంలో గ్రామ యువజన విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైయస్సార్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ ను పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ ప్రారంభించారు కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఎన్.లక్ష్మీనారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116

# రాజ్యాంగంలో జిల్లా న్యాయ వ్యవస్థకు ఉత్తమస్థానం, సుప్రీం కోర్టు న్యాయ మూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా






మంగళగిరి, మేజర్ న్యూస్: రాజ్యాంగంలో జిల్లా న్యాయ వ్యవస్థకు ఉత్తమస్థానం కల్పించడం జరిగిందని సుప్రీం కోర్టు న్యాయ మూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా అన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరి జ్యుడిషియల్ అకాడమీలో ఆదివారం నిర్వహించిన "రాజ్యాంగ దృక్కోణం – జిల్లా న్యాయ వ్యవస్థ పాత్ర" (అప్ హోల్డింగ్ ద కానిస్టిట్యూషనల్ విజన్ – ద రోల్ ఆఫ్ డిస్ట్రిక్ట్ జూడీషియరీ) అనే సెమినార్ లో సుప్రీంకోర్టు న్యాయమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కీలక ఉపన్యాసం చేశారు. ప్రపంచంలోనే భారత న్యాయ వ్యవస్థ అతి పెద్దదన్నారు. అనేక దేశాల రాజ్యాంగాల కంటే ఉత్తమ లక్షణాలను కలిగి ఉందన్నారు. న్యాయ వ్యవస్థలో ప్రతి అంశంలో రాజ్యాంగం నిర్దేశించిన సూత్రాలకు అనుగుణంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. క్లిష్టమైన పరిస్థితుల్లోనూ ప్రశాంతంగా, స్థైర్యంగా ఉండాలని సూచించారు. రాజ్యాంగంలో జిల్లా న్యాయ వ్యవస్థకు ఉత్తమ స్థానం కల్పించడం జరిగిందన్నారు. ఉత్తమ న్యాయం అందించడమే న్యాయ వ్యవస్థ ప్రధాన విధిగా గుర్తించాలని సూచించారు. సామాన్యునికి న్యాయం చేరువ కావడానికి న్యాయ వ్యవస్థ పనితీరు మీద ఆధారపడి ఉంటుందని అన్నారు. న్యాయ స్థానంలో జరిగే విచారణ సామాన్యునికి సైతం అర్థం కావాలని, అప్పుడే న్యాయ వ్యవస్థపై విశ్వాసం, నమ్మకం పెరుగుతుందని చెప్పారు. న్యాయ వ్యవస్థ చట్టానికి, గౌరవానికి వారధిగా పనిచేయాలని అందుకు న్యాయ మూర్తులుగా విలువలు, బాధ్యతలు పాటించాలని, మంచి క్రమ శిక్షణ, న్యాయ పరిజ్ఞానం కలిగి ఉండాలని ఉద్బోధించారు. పోటీ తత్వంలో విజయం సాధించే దిశగా ప్రతి న్యాయ మూర్తి తయారు కావాలని, రోజు రోజుకు పరిజ్ఞానం పెంపొందించుకోవాలని అన్నారు. రాజ్యాంగ విలువలు కాపాడటం ఒకటే విధులలో భాగం కాదని, ప్రతి అంశాన్ని స్పృశించడం ముఖ్యమని పేర్కొన్నారు. ప్రస్తుత విధులు నిర్వహణతోపాటు పాత రికార్డులు చదవడం ద్వారాను అపారమైన అవగాహన కలుగుతుందని అన్నారు. తీర్పులు ఇవ్వడం ఒక్కటే న్యాయ వ్యవస్థ ప్రక్రియ కాదని, ఆ తీర్పులో నిబద్ధత ఉండాలన్నారు. తీర్పు ఇవ్వడంలో న్యాయమూర్తి ప్రవర్తన అత్యంత ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. రాజ్యాంగం సూచించిన మార్గదర్శకాలలో శాసన వ్యవస్థ, న్యాయ వ్యవస్థ, కార్యనిర్వహణ వ్యవస్థ నడవాలని, అది కేవలం న్యాయపరమైన డాక్యుమెంట్ మాత్రమే కాదని స్పష్టం చేశారు. రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు ఇచ్చిందని చెప్పారు. ఇందులో జిల్లా న్యాయ వ్యవస్థకు సముచిత స్థానం ఉందని, ప్రతి వ్యక్తి మొదటగా జిల్లా న్యాయ వ్యవస్థ వద్దకు మాత్రమే వస్తారని అన్నారు. అనేక తీర్పులు పౌరుల నమ్మకం, విశ్వాసం చూరగొన్నాయని న్యాయమూర్తి చెప్పారు. కేసుల విచారణ చాలా దశల్లో జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రజల హక్కులు కాపాడాలని, సాంకేతికత ఎంత వచ్చినప్పటికీ న్యాయం అనేది మానవతా దృక్పథంపై ఆధారపడిందని అన్నారు. అత్యుత్తమ తీర్పులు (ల్యాండ్ మార్క్ జడ్జిమెంట్) ఇవ్వడం ఒక్కటే పనితీరుకు నిదర్శనం కాదని, రోజువారి వ్యవహారాలను నిబద్ధతతో, పౌరుల నమ్మకం మేరకు పరిష్కరించడంలో ఉన్న సంతృప్తి గొప్పదని వివరించారు. ఇచ్చే తీర్పులు ప్రజలను ఆకర్షించక పోవచ్చుని, కానీ ఒక వ్యక్తికి గొప్ప ఉపశమనం కలిగించవచ్చని అన్నారు. ఎటువంటి పరిస్థితుల్లోనూ న్యాయ మూర్తి ప్రశాంతత, నిగ్రహం, ఓపిక, స్థైర్యంతో వ్యవహరించాలని అప్పుడే నిజాయితీ, నిష్పక్షపాత తీర్పులు ఇవ్వగలరని అన్నారు. కొన్ని సమయాల్లో క్లిష్టతరమైన, అతివిశ్వాసంతో కూడిన సాక్ష్యాలు విచారణలో రావచ్చని తెలిపారు. తీర్పులు ఇవ్వడం అంటే వివాదాలను పరిష్కరించడం మాత్రమే కాదని.. న్యాయానికి ఒక మంచి రూపు ఇవ్వడమని అభిప్రాయపడ్డారు. మంచి తీర్పులు ఇచ్చుటకు ఏమి చేయాలో స్పష్టమైన ప్రణాళిక, అవగాహన ఉండాలని ఎటువంటి పరిస్థితుల్లోనే ఆధరాబాధరా తీర్పులు ఇవ్వరాదని చెప్పారు. కనిపించేవి, కనిపించని అనేక కారకాలు ఉండే అవకాశాలు ఉంటాయని అటువంటి సమయంలో కష్టమైన వైఖరితో ఉండాలని చెప్పారు.రాజ్యాంగం ప్రతి వ్యక్తి నిజ జీవితంలో ప్రతిరోజు చేపట్టాల్సిన అంశాలను పొందుపరచడం జరిగిందని వాటిని ప్రతి ఒక్కరూ పూర్తిస్థాయిలో అమలు చేసి వారి పాత్రలో కీలకం కావాలని అన్నారు. రాజ్యాంగం ప్రతిక్షణం మా ఒక మంచి మార్గదర్శిగా ఉండాలని, న్యాయమూర్తిగా ప్రమాణం స్వీకారం చేసే రోజున చేసిన ప్రమాణం గుర్తుపెట్టుకోవాలని ఆయన సూచించారు. అన్నిటికంటే మనస్సాక్షి ఎంతో ముఖ్యమైనదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర జ్యుడిషియల్ అకాడమీ పాట్రన్ ఆఫ్ చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ జిల్లా న్యాయవ్యవస్థ న్యాయవ్యవస్థలోకే ముఖ్యమైనదని అన్నారు. జీవించే హక్కు కలిగి ఉండడం అంటే వ్యక్తి జీవించడం ఒకటే కాదని, మంచి జీవనాన్ని గడిపే హక్కు కలిగి ఉండటం అని స్పష్టం చేశారు. న్యాయవ్యవస్థ పనితీరులో ఏమాత్రం అశ్రద్ధ ఉన్న అధికరణ 14,15 ప్రకారం న్యాయాన్ని సక్రమంగా వెలువరించడం సాధ్యం కాదని అన్నారు. రాజీలేని న్యాయ వ్యవస్థను నిర్వహించడంలో ప్రతి ఒక్కరూ ప్రముఖ పాత్ర పోషించాలని కోరారు. రాజ్యాంగాన్ని సక్రమంగా పరిరక్షించుకోవడమే రాజ్యాంగానికి ఇచ్చిన విలువ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయ మూర్తి, జ్యుడిషియల్ అకాడమీ బోర్డు ఆఫ్ గవర్నర్స్ అధ్యక్షులు జస్టిస్ రవినాథ్ తిల్హారి మాట్లాడుతూ రాజ్యాంగం ప్రతి వ్యక్తికి పౌర హక్కులు ఇచ్చిందన్నారు. వీటిని జిల్లా న్యాయ వ్యవస్థ పటిష్టంగా రక్షణ కల్పించాలన్నారు. మహిళలు, చిన్నారులు పై వచ్చే వివాదాలు చాలా మేరకు సున్నితమైనవని సరైన ప్రక్రియ ద్వారా పరిష్కరించాలని అన్నారు. క్షేత్రస్థాయిలోనే స్పష్టమైన విధానాన్ని అవలంబించడం ద్వారా కేసుల పరిష్కారంలో రాజ్యాంగ మార్గదర్శకాల మేరకు చేయవచ్చని చెప్పారు. రాజ్యాంగ పీఠికలో ప్రతి పౌరునికి ఆర్థిక, సామాజిక, సౌభ్రాతృత్వం వంటి అంశాలను కల్పించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో హై కోర్టు న్యాయమూర్తులు, జ్యుడిషియల్ అకాడమీ డైరెక్టర్ చింతలపూడి పురుషోత్తం కుమార్, జిల్లా ప్రధాన న్యాయ మూర్తులు, రాష్ట్రంలో వివిధ జిల్లాలో పనిచేస్తున్న న్యాయ అధికారులు పాల్గొన్నారు.

## రెండు చుక్కలే చిన్నారుల నిండు జీవితానికి భరోసా



పెదకూరపాడు మేజర్ న్యూస్ : పోలియో నిర్మూలనకై దేశవ్యాప్తంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ఖర్చు పెట్టి అవగాహన కల్పిస్తున్నాయని సిహెచ్ఓ అనుపమ అన్నారు. ఆదివారం మండలంలో పల్స్ పోలియో సెంటర్లో ఏర్పాటు చేశారని 0.05 సంవత్సరాలలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు.శనివారం ప్రాథమిక, జడ్పీ పాఠశాలపురవీధుల్లోఅవగాహనకల్పించారు.ఏఎన్ఎంలు,ఆశాకార్యకర్తలు,పరిశుద్ధ,స్వప్న,సుఫియా,విజయలక్ష్మి, కైరున్, నజీరున్, త్రివేణి, అనూష,అరుణకుమారి,తిరుపతమ్మ,విద్యార్థులు పాల్గొన్నారు.

## గంజాయి రహిత తెనాలికి సహకరించాలి డీఎస్పీ జనార్ధనరావు



తెనాలి, మేజర్ న్యూస్: గంజాయి రహిత తెనాలి ఏర్పాటుకు సహకరించాలని డీఎస్పీ బి జనార్ధనరావు కోరారు. తెనాలి సబ్ డివిజన్ పరిధిలో గంజాయి కేసుల్లో నిందితులకు ఆదివారం పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ జనార్ధనరావు మాట్లాడుతూ ప్రభుత్వం సంకల్పం పేరుతో మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం చేపట్టిందన్నారు. మత్తు పదార్థాల వల్ల పలు దుష్ఫలితాలు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. మత్తు పదార్థాలు సేవించినా, అమ్మినా చట్టరీత్యా నేరమని తెలిపారు. గంజాయి కేసుల్లో ఉన్న నిందితులు సత్ప్రవర్తన కల్గి ఉంటే షీటు ఎత్తివేస్తామన్నారు. హెచ్చరికలు లెక్కచేయకుండా వినియోగిస్తే పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు. అనంతరం వన్ టౌన్ పోలీస్టేషన్ సందర్శించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా రికార్డులు పరిశీలించారు. పెండింగ్ కేసులు త్వరితగతిన పరిష్కరించాలని సీఐ మల్లిఖార్జునరావును ఆదేశించారు. నేరస్థుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో సీఐలు మల్లికార్జునరావు, రాములు నాయక్, సాంబశివరావు, నాయబ్ రసూల్, సబ్ డివిజన్ లోని ఎస్ఐలు పాల్గొన్నారు.

## విలువైన జీవితానికి 2 పోలియో చుక్కలు మార్కెట్ యార్డ్ చైర్మన్ మీసాల మురళి కృష్ణ యాదవ్



వినుకొండ మేజర్ న్యూస్ :వినుకొండ నియోజకవర్గం నూజెండ్ల మండలం తలార్లపల్లి గ్రామ పంచాయతీలో ఈరోజు నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంనకు ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించిన వినుకొండ యార్డు కమిటీ చైర్మన్ మీసాల మురళీకృష్ణ యాదవ్ ఈ సందర్భంగా మురళీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ పోలియో మహమ్మారిని అంత మొందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యచరణ అమలు చేస్తున్నాయి.ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడమైనది.5 ఏళ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు అందించడం మన రాష్ట్ర భవిష్యత్తును పోలియో నుండి కాపాడుకుందాం.అలాగే పనులు ఉన్నాయని సమయం లేదని పోలియో చుక్కలు వేయించటం మానవద్దు అని ఆ రెండు చుక్కలే వారి నిండు జీవితానికి ఎంతో విలువైనవని మర్చిపోకండి తెలియజేశారు. చిన్నారుల నిండు జీవితానికి భరోసా ఇచ్చేందుకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుంది అని ఈ సందర్భంగా తెలియజేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుంట కోటిరెడ్డి రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మోతడక వీరాచారి జెక్కిరెడ్డి అబ్బిరెడ్డి
మాదాల ఎలమంద ఆళ్ల గురువారెడ్డి బైలడుగు తులసి రావు ఒంటేరు కొండలు వినుకొండ నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఈపినగండ్ల యోగేశ్వరరావు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మాచవరం హైస్కూల్లో స్టేజికి భూమిపూజ ఎమ్మెల్యే యరపతినేని



మాచవరం ,మేజర్ న్యూస్: మాచవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురజాల నియోజకవర్గం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆదివారం స్టేజికి భూమి పూజ నిర్వహించారు. మాచవరం హైస్కూల్లో గతంలో చెన్నాయపాలెం గ్రామానికి చెందిన తానా మాజీ అధ్యక్షుడు బండ్ల హనమయ్య స్టేజిని ఏర్పాటు చేశారు. అది పాడైపోయింది .దాని స్థానంలో మరల కొత్త స్టేజి ఏర్పాటు చేయటానికి తానా మాజీ అధ్యక్షుడు హన మయ్య నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో బండ్ల కోటేశ్వరరావు, ఎంఈఓ 2 డి శ్రీధర్, హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు వరప్రసాద్, టిడిపి మండల కన్వీనర్ బడి గుంచల వెంకటేశ్వర్లు, టిడిపి మండల క్లస్టర్ ఇంచార్జ్ ఎడ్లపల్లి రామారావు, పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కొల్లి కృష్ణమూర్తి, టిడిపి సీనియర్ ఆర్యవైశ్య నాయకులు చిట్టిప్రోలు నరసింహ రావు, మాలపాటి మల్లయ్య, మాజీ డిసి చైర్మన్ పుసులూరి రామయ్య, మాజీ ఎంపీటీసీ చల్లపల్లి నరసింహారావు, యా రాసి నరేంద్ర , సాంబశివరావు,వివిధ గ్రామాల టిడిపి నాయకులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపిల్లలకు పోలియో చుక్కలు వేసినశాసనసభ్యులు యరపతినేని



పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణంలోని మాచర్ల బస్టాండు నందు పోలియో ఆదివారం సందర్భంగా పుట్టిన బిడ్డ నుండి న 5 సంవత్సరాల లోపు చిన్నారులకు భవిష్యత్ లో పోలియో సోకకుండా "ఆరోగ్యం కుటుంబ సంక్షేమ శాఖ – ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో" నిర్వహించిన పోలియో వ్యాక్సిన్ చుక్కల పంపిణీ కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొని చిన్నారులకు పోలియో వ్యాక్సిన్ చుక్కలు వేయటం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే శ్రీనివాసరావు మాట్లాడుతూ..పిల్లల ఆరోగ్యమే దేశ సంపద న్నారు. ఇప్పుడు పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాల వయసులోపు ఉన్న ప్రతి బిడ్డకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. అప్పుడే ఆరోగ్యవంతమైన తరాన్ని మనం నిర్మించగలమని పేర్కొన్నారు. పోలియో రహిత గురజాల నియోజకవర్గంగా చేయాలన్నారు. పోలియో మహమ్మారిని దేశం నుండి తరిమికొట్టేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ మహత్తర కార్యక్రామాన్ని విజయవంతం చేయాలని, పోలియో రహిత భారతదేశం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని కోరారు. పట్టణంలో అన్ని వార్డులలో, గ్రామీణ ప్రాంతాల్లో ఏ ఒక్క బిడ్డ కూడా పోలియో చుక్కలకు దూరం కాకుండా ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆరోగ్య శాఖ అధికారులు, వైద్యాధికారులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# యోగా ద్వారా బుద్ధి బలం వృద్ధి చెందుతుందని



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** శ్రీ వేంకటేశ్వర యోగ సేవా కేంద్రం నరసరావు పేట శాఖ రావిపాడు రోడ్ ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ నందు ఆదివారం ఉచిత యోగ శిక్షణా శిబిరం 28 రోజుల శిక్షణ పూర్తి చేసుకొని ముగింపు ఆనంద మహోత్సవం జరిగినది. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు ప్రధాన యోగాచార్యులు డాక్టర్ ఆతుకూరి వేంకటేశ్వర యోగి గురూజీ చరవాణి ద్వారా లైవ్ లో యోగ ద్వారా బుద్ధి బలం వృద్ధి చెందుతుందని శారీరక దృఢత్వంతో, మానసిక వికాసం తో పాటు రోగనిరోధక శక్తి పెరిగి రోగాల బారిన పాడకుండా కాపాడుతుందని కాబట్టి ప్రతిరోజు యోగం క్రమం తప్పకుండా చేయాలని ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా యోగా సభ్యులందరి చేత ధ్యానంచేయించి ధ్యానం చేయడం వలన కలిగే ప్రయోజనాలను తెలియజేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గంగూరి శ్రీనివాసరావు, తెలప్రోలు సుభాష్ చంద్రబోస్ బిఎస్ఎన్ఎల్. ఏజీఎం గుంటుపల్లి చంద్రశేఖర్ మోదుగుల శ్రీనివాసరావు చింతలపూడి సాలిరెడ్డి లాయర్ మోదుగుల ఆరోగ్య చౌదరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా మరియు శిబిర నిర్వాహక బోధక యోగచార్యులు జల్లి శ్రీనివాసరావు నందనయోగి ఫుల్ ప్రజెంట్ అయిన వారికి మరియు శ్లోకాలు రాసి అప్పజెప్పిన వారికి ప్రతిభా పుష్కారాలను అందజేసి గురుదక్షిణగా ప్రతిరోజు 30 ని"లు యోగాసనాలు ధ్యానం సూర్య నమస్కారాలు చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలియజే శారు. ఈ కార్యక్రమంలో మోదుగుల శ్రీనివాస రావు, చింతలపూడి సాలి రెడ్డి బృందం భక్తి పాటలను పద్యాలను ఆలపించారు సహాయ గురువులుగా బండి కొండారెడ్డి, కంచేటి వెంకట్రావు, రాగిడి నాగ లక్ష్మయ్య మరియు యోగాభ్యాసకులు అందరూ పాల్గొని కార్యక్ర మాన్ని విజయవంతం చేశారు. అతిథులను సత్కరించుకొని యోగ ప్రసాదాన్ని అందరికీ అందించారు.

## పేద ఇస్త్రీ వృత్తిదారులకు రోటరీ సాయం 20 మందికి ఉచిత ఎల్‌పీజీ ఇస్త్రీ పెట్టెల పంపిణీ



**మంగళగిరి మేజర్ న్యూస్ :** రోటరీ డిస్ట్రిక్ట్3150 గవర్నర్ ఎస్.వి. రామ్ ప్రసాద్ అధికారిక పర్యటనలో భాగంగా, మంగళగిరి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పేద ఇస్త్రీ వృత్తిదారులకు ఉచితంగా ఎల్‌పీజీ ఆధారిత ఇస్త్రీ పెట్టెలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ఆదివారం గణపతి నగర్‌లోని వీజే జూనియర్ కాలేజీ ఆవరణలో గవర్నర్ ఎస్.వి. రామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా గవర్నర్ ఎస్.వి. రామ్ ప్రసాద్ మాట్లాడుతూ ఎల్‌పీజీ ఇస్త్రీ పెట్టెల వినియోగంతో ఇస్త్రీ వృత్తి చేసుకునే వారికి నెలకు సుమారు రూ.2 వేల వరకు ఇంధన వ్యయం ఆదా అవుతుందని తెలిపారు. బొగ్గు వినియోగం తగ్గడంతో బట్టలపై మసి అంటకుండా నాణ్యమైన సేవలు అందించగలుగుతారని, తద్వారా వారి వృత్తి నాణ్యత పెరిగి ఆదాయం మెరుగయ్యే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే ఎల్‌పీజీ ఇస్త్రీ పెట్టెల వాడకం వల్ల పర్యావరణ కాలుష్యం నియంత్రణకు కూడా దోహదం చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పూర్వ జిల్లా గవర్నర్ అన్నే రత్న ప్రభాకర్, అసిస్టెంట్ గవర్నర్ పూర్ణచందు పాల్గొన్నారు. మంగళగిరి రోటరీ క్లబ్ అధ్యక్షుడు ప్రెగడ రాజశేఖర్ మాట్లాడుతూ 20 మంది పేద ఇస్త్రీ వృత్తిదారుల కుటుంబాలకు సుమారు రూ.2 లక్షల వ్యయంతో పర్యావరణ హితమైన ఎల్‌పీజీ ఇస్త్రీ పెట్టెలను అందజేశామని తెలిపారు. వీటిలో వేడి నియంత్రణ సౌకర్యం ఉండటంతో ఇంధన ఆదా జరుగుతుందని, బొగ్గు వాడకం వల్ల కలిగే అనారోగ్య సమస్యలు నివారించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి పారేపల్లి నిరంజన్ గుప్తా, సేవా ప్రాజెక్ట్ డైరెక్టర్ చనుమోలు గోపాల్, ఛార్టర్డ్ ప్రెసిడెంట్ అనిల్ చక్రవర్తి, గాజుల శ్రీనివాస్, అందే మురళి, కాపరౌతు సుందరయ్యతో పాటు పలువురు రోటరీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు అవసరం

## - ఎమ్మెల్యే రామాంజనేయులు



**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** చిన్నారులకు పోలియో మహమ్మారి దరిచేరకుండా వారి నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు అవసరం అని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అన్నారు. గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలోని 41 డివిజన్, స్వర్ణభారతి నగర్, అడవితక్కెళ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ప్రతిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు డా.బూర్ల రామాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పోలియో మహమ్మారిని అంత మొందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యచరణ అమలు చేస్తున్నాయి. ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడమైనది. 0-5 ఏళ్లలోపు చిన్నారులం దరికీ పోలియో చుక్కలు అందించడం మన రాష్ట్ర భవిష్యత్తును పోలియో నుండి కాపాడుకుందాం అన్నారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన చిన్నారులకు ఎమ్మెల్యే పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ స్మిత పద్మజ, టిడిపి నాయకులు కల్లూరి శ్రీనివాసరావు, గింజుపల్లి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ నాయకులు నాగేశ్వరరావు, ప్రత్తిపాడు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉమా, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అనూహ్యంగా... అధ్యక్షునిగా

- తెదేపా పల్నాడు జిల్లా సారథిగా షేక్ జాన్ సైదా
- పార్టీ వర్గాలు ఊహించని ఎంపికతో కొంత మోదం - కొంత ఖేదం
- కొమ్మాలపాటి శ్రీధర్, నల్లపాటి రాము వర్గాలలో అసంతృప్తి
- ముస్లిం మైనార్టీ వర్గాల్లో హర్షాతిరేకం





రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్ (రాము)కి జిల్లా ద్వితీయ శ్రేణి పదవి ఇవ్వడంతో అభిమానుల్లో నిరుత్సాహం



షేక్ జాన్ సైదా

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుని ఎంపిక అనూహ్యంగా ఉండటంతో పార్టీ వర్గాల్లో ఒకంత ఆశ్చర్యం, ఆందోళన రేకెత్తించింది. జిల్లా నేతలకు పరిచయం లేని, పెదకూరపాడు నియోజకవర్గంలో క్రియాశీలకంగా ఎదుగుతున్న షేక్ జాన్ సైదా ను జిల్లా అధ్యక్షులుగా అధిష్టానం ఎంపిక చేసింది. గత ఎన్నికల్లో నియోజకవర్గ సీటును త్యాగం చేసిన కొమ్మాలపాటికి మరోసారి అవకాశం వచ్చినట్లే చేజారిపోవడంతో ఆయన వర్గీయులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు పార్టీ రాష్ట్ర కమిటీ లో ఉన్న నల్లపాటి రామచంద్ర ప్రసాద్ (రాము)ను జిల్లా కమిటీ లో ద్వితీయశ్రేణి పదవికి ఎంపి చేయడం పట్ల ఆయన అనుచరులు రగిలిపోతున్నారు. మరో వైపు తెలుగుదేశం పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, సైదా ఎంపిక దీనికి నిదర్శనం వ్యక్తం చేస్తున్నాయి.

# షాహి ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే నసీర్ అహ్మద్



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** గుంటూరులోని పెదపలకలూరు రోడ్డు గుజ్జనగుండ్ల అంబికా పారడైజ్ అపార్ట్మెంట్ ఎదురు నూతన షాహి ఫ్యామిలీ రెస్టారెంట్ ను ఆదివారం తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ ముఖ్యఅతిథిగా హాజరై ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ మాట్లాడుతూ హోటల్ రానున్న రోజుల్లో అభివృద్ధి చెందాలని, మంచి రుచికరమైన ఆహారాన్ని అందించి పలువురి మనలను పొందాలని సూచించారు. అనంతరం నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ఎన్నో బిరియాని రెస్టారెంట్లు ప్రారంభమవుతున్నాయని నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించినప్పుడే ప్రజలు ఆదరిస్తారని ఆ కోవలో షాహి ఫ్యామిలీ రెస్టారెంట్ ఉంటుందని తెలిపారు. డిప్యూటీ మేయర్ షేక్ సజీల మాట్లాడుతూ షాహి ఫ్యామిలీ రెస్టారెంట్ నిర్వాహకులు కస్టమర్లకు నాణ్యమైన ఆహారాన్ని అందించలన్నారు. హోటల్ నిర్వహకులు పఠాన్ ఇర్ఫాన్ ఖాన్ మాట్లాడుతూ మా రెస్టారెంట్ నందు చికెన్, మటన్, ప్రాన్స్, ఎగ్ ఫ్రైడ్ రైస్, న్యూడిల్స్, ఫ్రై బిర్యానీ లు మంచి రుచికరమైన స్టార్టర్లు వంటివి అందించబడనని నగర ప్రజలు ఫ్యామిలీతో మా హోటల్ కు విచ్చేసి మేము అందించే స్పెషల్ బిర్యానీ ని స్వీకరించవలసింది తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఫాత్, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.


# పి.జి.ఆర్.ఎస్ ను ప్రజలు వినియోగించుకోవాలి

- పి.జి.ఆర్.ఎస్ అర్జీ స్థితిని 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చు
- మీకోసం వెబ్ సైట్ లో పి.జి.ఆర్.ఎస్ అర్జీలు



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) ను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా కోరారు. పి.జి.ఆర్.ఎస్ లో సమర్పించిన అర్జీల స్థితిని 1100 టోల్ ఫ్రీ ఫోన్ నంబర్ కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. అర్జీలను మీకోసం వెబ్ సైట్ లోను సమర్పించవచ్చని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో నేరుగా అందించవచ్చని, అదేవిధంగా అర్జీలను మీకోసం వెబ్ సైట్ లోను సమర్పించే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందని అన్నారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలోను, మండల కార్యాలయాలలోను ప్రతి సోమవారం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పి.జి.ఆర్.ఎస్ లో సమర్పించిన అర్జీల వివరాలను 1100 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీల వివరాలు Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో నమోదు చేసుకోవచ్చని చెప్పారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంతో సహా అన్ని కార్యాలయాల్లో ప్రజల సమస్యలు సోమవారం స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

# సోమవారం వినుకొండ లో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవి



**వినుకొండ మేజర్ న్యూస్ :** ఐదేళ్లలో 20 లక్షల మంది నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు తెలిపారు. భాగంగా నేడు సోమవారం వినుకొండ ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆవరణలో ఏపీ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ (APSSDC) మెగా జాబ్ మేళా నిర్వహిస్తుందని, సుమారు 35 పైగా ప్రముఖ కంపెనీలు హాజరై ఉద్యోగాలు ఆఫర్ చేస్తున్నట్లు తెలిపారు. ఆన్లైన్ ద్వారా ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులు అవసరమైన ఆధార్, విద్యారత సర్టిఫికెట్లు, ఫోటోలు, బయోడేటా తో నేరుగా ఇంటర్వ్యూలకు హాజరుకావాలని ఆయన కోరారు.

## పొన్నూరు నియోజకవర్గంలో అంబటి. మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు కేక్ కట్ చేస్తున్న పొన్నూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త అంబటి.మురళీకృష్ణ



**పొన్నూరు, మేజర్ న్యూస్:** వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం పొన్నూరు నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి సమన్వయకర్త అంబటి. మురళీకృష్ణ ఆధ్వర్యంలో మామిళ్ళపల్లి, వెల్లలూరు, పచ్చల తాడిపర్రు, నండూరు, పలు గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ముందుగా రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేశారు. తదనంతరం కేక్ కట్ చేసి అభిమానులకు కార్యకర్తలకు నాయకులకు మురళీకృష్ణ స్వీట్స్ తినిపించారు. విద్యానగర్ లోని వృద్ధాశ్రమం గోతాల స్వామి ఆశ్రమంలో జరిగిన అన్నదాన కార్యక్రమం లో పాల్గొని పేదలకు అన్న సంతర్పణ చేశారు.అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ.. 'ప్రజల్లో రియలైజేషన్ మొదలైంది. చంద్రబాబు మాయ మాటలు నమ్మినందుకు రాష్ట్ర ప్రజలు బాధపడుతున్నారు. వైఎస్ జగన్ ప్రభుత్వాన్ని పోగొట్టుకున్నందుకు జనం ఆవేదన పడుతున్నారు. మళ్ళీ వచ్చేది జగన్ ప్రభుత్వమే. మంచి రోజులు త్వరలోనే వస్తాయి' అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వైఎస్ఆర్సిపి చింతలపూడి. మురళీకృష్ణ, వైయస్సార్సీపి సీనియర్ నాయకులు షేక్. నాజర్, మాజీ మండల అధ్యక్షులు రుద్రపాటి. ఆదిశేషులు, వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న వాణిజ్య విభాగం అధ్యక్షులు గార్లపాటి.



**దుగ్గిరాల, మేజర్ న్యూస్** :రాష్ట్రాన్ని పోలియో రహితం గా మార్చే ప్రక్రియలో భాగంగా ఆదివారం దుగ్గిరాల గ్రామంలో పోలియో చుక్కల కార్యక్రమంలో.పలువురు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు . దుగ్గిరాల గ్రామంలో ఏర్పాటు చేసిన కేంద్రంలో ఎంపీపీ షేక్ జబీన్, టిడిపి మండల అధ్యక్షురాలు కేసం.నేని. శ్రీ అనిత, మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్ ,మండల వాణిజ్య విభాగం అధ్యక్షులు గార్లపాటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలను వేశారు.

## శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలి.



**దుగ్గిరాల, మేజర్ న్యూస్** .దుగ్గిరాల గ్రామంలో బిజెపి పార్టీ మండల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో. వాజ్ పాయ్ శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఇన్చార్జి సంధి రెడ్డి శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసెల దేవానంద్, రాష్ట్ర కార్యదర్శి బి. ట్రా శివన్నారాయణ ,సీనియర్ నాయకులు చుండూరు ఉమామహేశ్వరరావు, కే జోగేంద్ర ప్రసాద్ , ఏ వెంకట్రావు , పి గణేష్, మండల కార్యకర్తలు తదితరులు ,పాల్గొన్నారు.

## లూర్దు స్వామి మాస్టారికి అభినందనలు



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** క్రీస్తు జయంతి -2025 మహోత్సవం సందర్భంగా భారత మిత్రం కతోలిక పక్ష పత్రిక నిర్వహించిన వచన కవితల పోటీలలో రెండవ విభాగంలో ప్రోత్సాహక బహుమతి పొందిన గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు మండలం ముట్లూరు గ్రామ ఉపాధ్యాయులు వల్లభనేని లూర్దుస్వామి మాస్టారు. ఈ సందర్భంగా మాస్టారు కి అభినందనలు తెలుపుతూ ధృవీకరణ పత్రం అందజేసిన పునీత శౌరి వారి దేవాలయ గురువులు మార్నేని దిలీప్ కుమార్. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ ఘనత సాధించిన ఉపాధ్యాయులు వి యల్ స్వామి కి అభినందనలు తెలిపిన ముట్లూరు గ్రామ విచారణ క్రైస్తవ కుటుంబాల సభ్యులు.

## 20వ వార్డు నందు జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు.



**నరసరావుపేట మేజర్ న్యూస్** :మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 54 వ పుట్టినరోజు సందర్భంగా నరసరావుపేట పట్టణంలోనే 20వ వార్డు నందు ఘనంగా పుట్టినరోజు వేడుకను వల్లపు కోటయ్య ఆధ్వర్యంలో నిర్వ హించారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహిం చారు. ఈ కార్యక్రమం లోవార్డు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజమే లక్ష్యంగా పనిచేయాలి అంటున్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవి



**వినుకొండ మేజర్ న్యూస్** :పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన జీవి 5 ఏళ్ల లోపు చిన్నారుల్లో పోలియో వ్యాధి నియంత్రణకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు కోరారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా వినుకొండ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ సౌజన్యంతో రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వం 34 వేల పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా చేపడుతున్నట్లు తెలిపారు. పోలియో రహిత సమాజ స్థాపన లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. పల్స్ పోలియో చుక్కల మందు పిల్లల్లో రోగనిరోధక శక్తిని పెంచి వ్యాధులు రాకుండా కాపాడుతుందని తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమం మూడు రోజులపాటు కొనసాగుతుందని 22,23 తేదీల్లో సిబ్బంది ఇంటింటికి వచ్చి పోలియో చుక్కలు వేయటం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. పేదవానికి సైతం కార్పొరేట్ వైద్యం అందించే విధంగా సీఎం చంద్రబాబు నాయుడు ఒక్కొక్కరికి 25 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ ను కల్పిస్తూ ఏప్రిల్ లో అందుబాటులోకి తీసుకురానున్నారని, రాష్ట్రవ్యాప్తంగా కోటి మందికి హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిడిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, ఆరోగ్యశాఖ అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని పోలియో రహితం గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం.



**దుగ్గిరాల, మేజర్ న్యూస్** :రాష్ట్రాన్ని పూర్తిగా పోలియో రహితంగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని పలువురు ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు దుగ్గిరాల. ఈమని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమా నీ కి ప్రజాప్రతినిధుల హాజరై పిల్లలకు చుక్కలను వేశారు .మండలంలో మొత్తం 36 04 మంది పిల్లలను గుర్తించడం జరిగిందని మొత్తం మండలంలో 27 కేంద్రాల ను ఏర్పాటు చేసినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. కంతంరాజు కొండూరు ఆలయం వద్ద బూతుని ఏర్పాటు చేయగా, మొబైల్ బూతులు అందుబాటులో ఉన్నారు .ఈ కార్యక్రమంలో ఎంపీపీ షేక్ జబీన్ , టిడిపి అధ్యక్షురాలు. కేస 0 నేని శ్రీ అనిత , మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్ ,గ్రామాల సర్పంచ్లు ,ప్రాథమిక వైద్యులు ఎండి అబ్దుల్ రహమాన్, ఏ శ్రీవల్లి ,సి ఇందిరా, షేక్ రహీమున్నీసా, హెల్త్ ఎడ్యుకేటర్ వంకదార సుబ్బారావు ,సిహెచ్ఓ సునీత ,ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్పి పి లు, ఆశ వర్కర్లు ,అంగన్వాడీ కార్యకర్తలు ,వైద్య సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 వరకు కేంద్రాల వద్ద పోలియో చుక్కల కార్యక్రమాన్ని కొనసాగించగా 97% పూర్తి చేసినట్లు వైద్య సిబ్బంది తెలిపారు.

## మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ కు ముగ్గురు ఎస్ఐల నియామకం



**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి రూరల్ పోలీస్‌స్టేషన్‌కు ముగ్గురు ఎస్ఐలు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు ప్రొఫెషనల్ ట్రైనింగ్ పూర్తి చేసుకున్న ఎస్ఐ బి. హరికృష్ణ (దుగ్గిరాల పోలీస్ స్టేషన్), ఎస్ఐ సంఘ సురేష్ (కొల్లిపర పోలీస్ స్టేషన్) ఎస్.ఐ బి. రవితేజ (తెనాలి త్రీ టౌన్ పోలీస్ స్టేషన్)లను మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌కు పోస్టింగ్ చేయగా, వారు ఆదివారం స్టేషన్ ఎస్ హెచ్ ఓ చిరుమామిళ్ల వెంకట్ కు రిపోర్టు చేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ముగ్గురు ఎస్ఐలకు ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ శుభాకాంక్షలు తెలిపారు. మంగళగిరి రూరల్ ప్రాంతంలో ప్రజల భద్రత, శాంతి భద్రత పరిరక్షణకు ప్రతి ఎస్ఐ తన బాధ్యతలను సమగ్రంగా, నిబద్ధతతో నిర్వర్తించాలని సూచించారు. రూరల్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణ, నేరాల అదుపు, సామూహిక, వ్యక్తిగత సమస్యల పరిష్కారంలో ప్రజలతో సమన్వయంతో వ్యవహరించాలన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐలు మాట్లాడుతూ...మంగళగిరి రూరల్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణను మరింత పటిష్టం చేయడంతో పాటు నేరాల నియంత్రణకు కఠిన చర్యలు చేపడతామన్నారు. శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా విధులు నిర్వర్తిస్తామన్నారు. ప్రజలతో సమన్వయం గా వ్యవహరిస్తూ చట్టపరమైన అవగాహన కల్పిస్తామన్నారు.

## వ్యభిచార ముఠా గుట్టు రట్టు: 18 మంది అరెస్ట్



**పెదకాకాని మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు స్పెషల్ టాస్క్ ఫోర్స్ బృందం పెదకాకాని పోలీస్ స్టేషన్ పరిధిలోని GVR ప్రైమ్ హోటల్లో దాడులు నిర్వహించింది. ఆర్గనైజ్డ్ వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు గుర్తించి 7 మహిళలు, 9 పురుషులు, ఒక మేనేజర్, ఒక ఆర్గనైజర్ సహా 18 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 11 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ జన్మదిన వేడుకలు.

- వాడవాడల్లో జగన్ జన్మదిన వేడుకలు
- భారీ కేకులు, పులిహోర పంపిణీ, అనాధలకు రోగులకు ఫ్రూట్స్ పంపిణీ.



**మాచవరం, మేజర్ న్యూస్:** మాచవరం మండలంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 53వ పుట్టినరోజు వేడుకలు ఆదివారం వాడ వాడల్లో వైసిపి మండల కమిటీ వైసిపి గ్రామ కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని వైసీపీ మండల కన్వీనర్ మద్దు.ప్రసాద్ అన్నారు. మండల కేంద్రమైన మాచవరం బస్టాండ్ లోని వైయస్ రాజశేఖర్రెడ్డి విగ్రహం వద్ద కార్యక్రమం నిర్వహించారు. భారీ కేకును కట్ చేసి వైసిపి కార్యకర్తలకు పంచారు. పులిహోర , పొంగలి, ఆస్పత్రిలోని రోగులకు, లయాల ప్రేమనివాసంలోని విద్యార్థిని విద్యార్థులకు ఫ్రూట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని దాదాపు అన్ని గ్రామాలలో జగన్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఈ వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి జువ్వినబోయిన శివ యాదవ్ మండల యూత్ అధ్యక్షులు ముండ్లపాటి చిన్న ఆంజనేయులు, వైసిపి జిల్లా కార్యదర్శి జిలుగు వెంకట నరసింహారెడ్డి , పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ వంకాయల రమేష్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ దారం.లచ్చిరెడ్డి, వైసీపీ సర్పంచ్లు మాచవరం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్, మాజీ సైనికులు రాగిడి నరేష్, వేమవరం సర్పంచ్ దొందేటి కృష్ణారెడ్డి, అలవాల స్వామి, బిట్రా కరుణమ్మ డేవిడ్, మండల మంగమ్మ పెదరామకోటయ్య, ముండ్లపాటి పుల్లమ్మ ఆంజనేయులు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గారపాటి శంకరయ్య, వైసిపి మండల ఉపాధ్యక్షులు చింతా రెడ్డి పుల్లారెడ్డి, మండల ఎగ్జిక్యూటివ్ మెంబర్లు హుస్సేనయ్య, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, సొసైటీ మాజీ చైర్మన్ అంబటి కోటయ్య, మాచవరం ఎంపీటీసీ 1 చిట్టిప్రోలు గురవయ్య, గంగిరెడ్డిపాలెం ఎంపీటీసీ సత్యనారాయణ మండల కో ఆప్షన్ మెంబర్ షేక్ మహమ్మద్ జానీ, మాజీ సొసైటీ అధ్యక్షుడు వట్టే రామిరెడ్డి, నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షుడు గుర్రం గురువారెడ్డి, మండల బీసీ నాయకులు గడ్డం శ్రీను, మండల మైనార్టీ నాయకులు షేక్ మాబు, రఫీ, అడ్వకేట్ వెలిశల రామకృష్ణ, మాచవరం ఉప సర్పంచ్లు దార్ల నరసింహారావు , వార్డ్ మెంబర్లు కృష్ణవేణి కృష్ణారావు,వై లైన్మెన్ ,నల్ల మేకల తిరుపాల్, అయ్యప్ప , మద్దు చందు, మండలంలోని అన్ని గ్రామాల వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యం

## మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్



**మంగళగిరి మేజర్ న్యూస్ :** మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి పెదవడ్లపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్సి) లో ఆదివారం నిర్వహించిన పోలియో చుక్కలు కార్యక్రమాన్ని మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... పోలియో వంటి ప్రాణాంతక వ్యాధి నుంచి చిన్నారులను రక్షించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు బాధ్యతగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి రాష్ట్రాన్ని పూర్తిగా పోలియో రహితంగా మార్చేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, చిన్న వయసులోనే నివారణ చర్యలు చేపట్టడం ద్వారా భవిష్యత్ తరాలను సురక్షితంగా తీర్చిదిద్దవచ్చని అన్నారు.పోలియో నివారణ కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది కృషి అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేస్తేనే ఇటువంటి కార్యక్రమాలు విజయవంతమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదల రమేష్ బాబు, బొర్రా శ్రీకాంత్... వైద్యాధికారులు, నర్సులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలి – ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని టిడిపి నాయకులు, మాజీ కౌన్సిలర్ రంగశెట్టి నరేంద్ర (బాబి) అన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం నగరంలోని కొత్తపేటలో ఏర్పాటు చేసిన పోలియో బూత్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రంగి శెట్టి నరేంద్ర మాట్లాడుతూ... మూడు రోజులపాటు జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలన్నారు. పోలియోరహిత నగరంగా మంగళగిరిని నిలిపేందుకు అందరూ బాధ్యత తీసుకోవాలన్నారు. సోమవారం నుంచి రెండు రోజుల పాటు ఇంటింటికి తిరిగి ఎవరైనా చిన్నారులకు వారి తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించకుండా ఉంటే అటువంటి 0–5 సంవత్సరాలలోపు చిన్నారులను గుర్తించి పోలియో చుక్కలు వేయాలన్నారు. అవసరమైతే మొబైల్ బూత్ ల ద్వారా చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. పోలియో రహిత సమాజం కోసం కృషి పద్మశాలియ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య మంగళగిరి గణపతి నగర్ లోని ఇందిరానగర్ యూపీహెచ్సీలో ఆదివారం హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర పద్మశాలియ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య హాజరై పిల్లలకు పోలియో చుక్కలు వేసి కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పోలియో రహిత రాష్ట్రం గా చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 5 సంవత్సరాల వరకు చిన్నారులకు రెండు పోలియో చుక్కలు వేయించి, వారి నిండు జీవితాన్ని, భవిష్యత్తుని కాపాడాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజం కోసం సహకారం అందించాలన్నారు. పల్స్ పోలియో కేంద్రాలలో పోలియో చుక్కలు వేయించుకోనని పిల్లలకు, 22 23 తేదీలలో వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని, వారికి ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష, ఎంపీహెచ్ఎస్ సాగర్, టీడీపీ నాయకులు గుత్తికొండ ధనుంజయరావు, గోవాడ దుర్గారావు, కోసూరి రాజశేఖర్, హెల్త్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. స్థానిక వీవర్స్ కాలనీ ఎంటిఎంసీ హైస్కూల్లో ఇందిరానగర్ యూపీహెచ్సీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రంలో హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష పిల్లలకు పోలియో చుక్కలు వేసి కేంద్రాన్ని ప్రారంభించారు.

## పోలియో చుక్కలు వేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు



**పొన్నూరు మేజర్ న్యూస్ :** పొన్నూరు పట్టణం నార్త్ క్యాబిన్ పేట, 8 వ వార్డు లోని ఎలిమెంటరీ స్కూల్ నందు ఏర్పాటుచేసిన పోలియో చుక్కల కార్యక్రమంలో ఎమ్మెల్యే ధూళిపాల నరేంద్ర కుమార్ ఆదేశాల మేరకు టిడిపి సీనియర్ నాయకులు నిడుబ్రోలు ఉపాధ్యక్షులు గర్నెపూడి.అనిల్ కుమార్, పొన్నగంటి. శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. టిడిపి సీనియర్ నాయకులు పొన్నగంటి శ్రీనివాసరావు మాట్లాడుతూ 5సం. లోపు పిల్లలు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రౌడీషీటర్లకు కౌన్సిలింగ్



**తెనాలి మేజర్ న్యూస్ :** రౌడీషీటర్లు పద్ధతి మార్చుకోకపోతే పిడి యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపుతామని త్రీ టౌన్ సీఐ సాంబశివరావు హెచ్చరించారు. త్రీ టౌన్ పరిధిలోని రౌడీషీటర్లకు ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఒక్కొక్కరి కేసు వివరాలను పరిశీలించారు. పద్ధతి మార్చుకోవాలంటూ హెచ్చరించారు. రౌడీషీటర్ల కదలికలపై నిఘా ఉంచామని హద్దుదాటితే కఠిన చర్యలు తప్పవన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదన్నారు. గంజాయి, మత్తు పదార్థాలు వినియోగించే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సస్పెక్ట్ షీటు ఉన్నవారు పద్ధతి మంచి ప్రవర్తన కల్గి ఉంటే షీటు ఎత్తివేస్తామన్నారు. కేసుల్లో ప్రమేయం ఉంటే రౌడీషీట్, పిడి యాక్ట్ నమోదు చేస్తామన్నారు.

## ఆర్.వి.ఆర్ లో 22, 23 న "నేషనల్ అగ్రిటెక్ హ్యాకథాన్ 2025"



**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైతుల సమస్యలకు సాంకేతిక పరిష్కారాలను అందించాలనే లక్ష్యంతో తమ కళాశాలలో ఆర్.వి.ఆర్, జె.సి సి.ఈ ఎస్ టి పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో, కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ ఆధారిత సంస్థల సహకారంతో, డిసెంబర్ 22 మరియు 23, 2025 తేదీలలో "నేషనల్ అగ్రిటెక్ హ్యాకథాన్ – 2025" కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని పేర్కొన్నారు. జాతీయస్థాయిలో జరిగే ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు దేశవ్యాప్తంగా 800 మంది విద్యార్థులు 204 జట్ల అప్లికేషన్లు రాగా ఇందులో స్క్రూటినీ చేసిన అనంతరం 66 జట్ల 200 మంది విద్యార్థులు అర్హత సాధించారు, తమ ప్రతిభను కనబరిచేందుకు 15 రాష్ట్రాల నుండి విద్యార్థులు ఆదివారం కళాశాలకు చేరుకున్నారు. వ్యవసాయం, మత్స్య పరిశ్రమ, పశుపోషణ మరియు చిరుధాన్యాల రంగాల్లో నూతన ఆవిష్కరణలకు మరియు సవాళ్లకు సాంకేతిక పరిష్కార మార్గాలకు ఈ హ్యాకథాన్ గొప్ప వేదిక కానుందని కళాశాల సెక్రటరీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డా. కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ హ్యాకథాన్ కార్యక్రమానికి భారత ప్రభుత్వ వ్యవసాయ , రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, %×జూ=, హూా–వీ, ఖ×జజూా, ××వీ=, చీబ్తీఊ ఎబఎ, ×జ=×ూాూ, హూదీూ=ణ,ూచీ+=ూఖ% వంటి ప్రముఖ సంస్థలు ప్రధాన భాగస్వామ్య సంస్థలుగా తోడ్పాటునందిస్తున్నట్లు తెలిపారు. ఇందులో రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలతో ముఖాముఖి కార్యక్రమాలు, నూతన ఆవిష్కరణల ప్రదర్శనలు, స్టార్టప్ పిచింగ్ సెషన్లు జరగనున్నాయని, డిసెంబర్ 23న కిసాన్ దివాస్ సందర్భంగా విజేతలకు రూ. 1 లక్ష వరకు నగదు బహుమతులు మరియు సర్టిఫికెట్లు అతిథుల చేతుల మీదుగా అందించబడనున్నట్లు, అదనంగా, ఎంపికైన స్టార్టప్లకు %=జీ జు–చీవీర్% నుండి రూ. 10 లక్షల వరకు ఇగ్నిషన్ గ్రాంట్ అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్, అకడమిక్ , ఆర్,డి డైరెక్టర్ డా. కె. రవీంద్ర, డైరెక్టర్ ఫైనాన్స్ , అడ్మినిస్ట్రేషన్ డా.ఎన్.వి. శ్రీనివాస రావు, %×దీ×% ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ డా. ఎమ్.వి.పి. చంద్రశేఖర్ రావు, సి ఈ ఓ డా. ఆర్. హఫీజ్ బాషా, ఇంక్యూబేషన్ మేనేజర్ డా. శోభా, ఇంక్యూబేషన్ అసోసియేట్ డా. ముద్దు అల్లపర్తి, పాల్గొన్నారు.

## గుంటూరులో ఏఐయుబిపిఏ 6వ త్రైవార్షిక సదస్సు

### యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆశీష్ పాండే




**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ఆల్ ఇండియా యూనియన్ బ్యాంక్ పెన్షనర్స్ అసోసియేషన్, 6వ త్రైవార్షిక సదస్సు 21 డిసెంబర్ 2025 న గుంటూరు విజయమ్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించబడింది. ఈ సదస్సును యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆశీష్ పాండే ముంబై నుంచి వర్చువల్గా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి యూబీఐ విజయవాడ జోన్ జనరల్ మేనేజర్ సి.వి.ఎన్. భాస్కర్ రావు, యూబీఐ తిరుపతి జోన్ జనరల్ మేనేజర్ పాత్రీ శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ చైర్మన్ ప్రమోద్ కుమార్ రెడ్డి, యూబీఐ గుంటూరు రీజినల్ హెడ్ ఎస్. జవహర్, యూబీఐ నరసరావుపేట రీజినల్ హెడ్ మాధురితో పాటు ఇతర రీజినల్ హెడ్లు, సీనియర్ అధికారులు హాజరయ్యారు.ఈ సదస్సులో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రతినిధులు పెన్షన్ అప్డేషన్, పెన్షనర్లకు ఆరోగ్య బీమా పథకాలు తదితర పెన్షనర్లకు సంబంధించిన ముఖ్య అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశానికి ఏఐయుబిపిఏ చైర్మన్ ఎం.ఎం. భాస్కర్ అధ్యక్షత వహించగా, ఏఐయుబిపిఏ అధ్యక్షుడు ఏ.వి. రమణ సమన్వయం చేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ జనరల్ మేనేజర్లు డా. కె.ఎల్. రాజు, డా. నాగేంద్రనాథ్, ప్రముఖ పారిశ్రామికవేత్త సమినేని కోటేశ్వరరావు, రిటైర్డ్ ఇఎన్సి వెంకటేశ్వరరావు కార్యక్రమానికి హాజరై సదస్సుకు మరింత గౌరవం తీసుకొచ్చారు.యూనియన్ బ్యాంక్ పెన్షనర్ల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేయాలని సంకల్పంతో ఈ సదస్సు ముగిసింది.

## ఘనంగా హిందూ సమ్మేళనం, కులభేదాలు లేని హిందూ సమాజ నిర్మాణమే లక్ష్యం





**మంగళగిరి మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం సీతానగరంలో గ్రామంలోని చిన్నజీయర్ ఆశ్రమం సభామండపంలో ఆదివారం నిర్వహించిన హిందూ సమ్మేళనం ఘనంగా జరిగింది. కులభేదాలు లేని హిందూ సమాజ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగాలని వక్తలు వ్యాఖ్యానించారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ వంద సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఆహ్లాదకరంగా నిర్వహించారు. హిందూ ధర్మపరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బిట్రా శివన్నారాయణ సభకు అధ్యక్షత వహించి ప్రసంగించారు. వేగంగా మార్పు చెందుతున్న సమాజంలో జీవిత విలువలను కలిసికట్టుగా కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంగళగిరి మఠం పీఠాధిపతులు భక్తి సుందర మంగళ మహారాజ్ స్వామి హాజరై మాట్లాడుతూ... ఆర్ఎస్ఎస్ వ్యక్తి నిర్మాణ కార్యక్రమాలు నిర్వహించి మానవులను మహనీయునిగా మలుస్తుందన్నారు. ముఖ్య వక్త ఆర్ఎస్ఎస్ విభాగ్ ప్రచారక్ నవీన్ మాట్లాడుతూ హిందూ ధర్మంలో తల్లికిగల ప్రముఖ స్థానాన్ని, కుటుంబ బాధ్యతల్లో మాతృమూర్తుల పాత్రని వివరించారు. కార్యక్రమ ప్రారంభంలో చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు, మహిళల గీతాలాపన అలరించింది. 500 మందికి పైగా స్థానిక ప్రజలు పాల్గొన్న కార్యక్రమాన్ని కృష్ణకుమార్, పుట్టా భాస్కర్ తదితరులు నిర్వహించారు.

# హిందూ బంధువులతో విజయభేరి మోగించిన హిందూ సమ్మేళన సభ





**వినుకొండ మేజన్ న్యూస్ :** హిందూ సమ్మేళన కార్యక్రమము ఆదివారము స్థానిక నరసరావుపేట రోడ్డులో గల ఎన్ఎస్పి గ్రౌండ్లో నిర్వహించటం జరిగింది. ఇది కులాలు, పార్టీలు, వర్గాలు, ఆచారాలు వేరైనా మనమంతా హిందువులం బంధువులం అనే నినాదంతో ఈ కార్యక్రమం మొత్తం కూడా జరిగినది. ఈ కార్యక్రమంలో వినుకొండ పట్టణంలోని 32 వార్డులలో ఉన్నటువంటి అన్ని కులముల నుండి హిందూ బంధువులు వేలాదిగా పాల్గొని విజయవంతం చేశారు అలానే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్వామీజీ మాట్లాడుతూ చండీ అమ్మవారి గొప్పతనం గురించి మరియు వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరములు పూర్తి అయిన సందర్భంగా దాన్ని యొక్క విశిష్టతను సభాముఖంగా తెలియజేశారు అలానే హిందువుల యొక్క గొప్పతనము మన ఆలయాలను ధర్మాన్ని మన ఆడబిడ్డలను మన సంస్కృతిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా ఉన్నటువంటి సుంకర శ్రీనివాసరావు మాట్లాడుతూ హిందువులందరూ కలిసికట్టుగా అన్నదమ్ముల వలె కులాలు మతాలు బేధాలు లేకుండా ఏదైనా సమస్య వస్తే అందరూ ఒకే తాటిపై ఉంటే ఎంత పెద్ద సమస్య అయినా ఎదుర్కొనవచ్చు అని తెలిపారు. విశిష్ట అతిథిగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన గౌరవ శాసనసభ్యులు ఆంధ్రప్రదేశ్ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొని హిందూ సమ్మేళన కార్యక్రమము వినుకొండలో ఇంత పెద్ద ఎత్తున ఏర్పాటు చేయటం సంతోషదాయకము అని చెప్పారు అలానే రాష్ట్రీయ స్వయం సేవక సంఘం యొక్క నిస్వార్థ సేవను కొనియాడారు. ఈ కార్యక్రమానికి విశిష్టతిథిగా విచ్చేసిన వినుకొండ నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు మరియు జీడీసీసీ బ్యాంకు చైర్మన్ గారైన మక్కెన మల్లికార్జున మాట్లాడుతూ హిందువులందరూ ఐకమత్యంగా ఉండాలి తారతమ్య బేధాలు లేకుండా ఉండాలి మన ఆలయాలను రక్షించుకోవాలి అని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా విచ్చేసిన ఆర్ఎస్ఎస్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రచార ప్రముఖు గారైన వయా వాసు గారు మాట్లాడుతూ హిందూ సమ్మేళనం కార్యక్రమం హిందూ సంఘటనకు ఒక నిదర సినిమా అని చెప్పారు అలానే హిందువులమంతా కలిసికట్టుగా ఏదైనా సమస్య ఉంటే ముందు ఉండాలని సూచించారు. అలానే ఈ కార్యక్రమానికి మహిళా వక్తగా విచ్చేసిన శ్రీమతి పారెళ్ళ అనసూర్య మాట్లాడుతూ మన ఆచార వ్యవహారాలు నిలబెట్టుకోవాల్సినటువంటి బాధ్యత మన పైన ఉన్నది అలానే పెద్దలను గౌరవించడం మన సాంప్రదాయాలను అనుసరిస్తూ మన కట్టు బొట్టు గురించి చక్కగా మహిళలకు అర్థమయ్యే విధంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ వినుకొండ ఖండ ప్రముఖులు ఇమ్మడిశెట్టి మల్లికార్జున గట్టుపల్లి కాశీ విశ్వనాధ్ , హిందూ సమ్మేళన కార్యక్రమమునకు కార్యదర్శి అయిన కోట వెంకట ప్రకాష్ బాబు, విశ్వహిందూ పరిషత్ పెద్దలు మరియు వివిధ కుల సంఘాల నాయకులు దేవాలయ కమిటీ పెద్దలు వివిధ వ్యాపార అసోసియేషన్ సభ్యులు మరియు అధిక సంఖ్యలో హిందూ బంధు పాల్గొని దిగ్విజయం చేశారు.

# ఘనంగా వైఎస్ జగన్ జన్మదినోత్సవ వేడుకలు -వాడవాడలా సంబరాలు



**మంగళగిరి, మేజర్ న్యూస్:** వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని మంగళగిరి, తాడేపల్లి, దుగ్గిరాల ప్రాంతాల్లో వైఎస్సార్సీపీ శ్రేణులు జగన్ అభిమానులు పెద్ద ఎత్తున జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. కేక్ లు కట్ చేసి అందరికి పంచిపెట్టారు.

మంగళగిరి నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన వైఎస్ జగన్ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు. నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, ఆప్కో మాజీ చైర్మన్ చిల్లపల్లి మోహన రావు లు పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలన సాగించిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల వారికి న్యాయం చేకూరిందన్నారు. దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి బాటలో నడిచి సంక్షేమ పాలన అందజేసిన జగన్ జననేత అయ్యారని కొనియాదారు. నవరత్నాలు అనే సంక్షేమ పథకాల ద్వారా అమ్మ ఒడి, వసతి దీవెన, విద్యాదీవెన, ఆరోగ్యశ్రీ. రైతు భరోసా, విదేశీ విద్య, నాడు నేడు కింద ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులను నిర్మించి పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించిన ఘనత జగనన్నకే దక్కిందని పేర్కొన్నారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఓటమికి బెదరని వ్యక్తిత్వమని, ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేయడంలో ముందంజలో ఉన్నారన్నారు. ప్రజల తరుపున పోరాటాలు సాగిస్తామని వెల్లడించారు. అధికార పార్టీ ఎన్ని కుయుక్తులు పన్నినా వెనుకడుగు వేసేది లేదని స్పష్టం చేశారు. ఏడాదిన్నర చంద్రబాబు సర్కార్ పాలనలో ప్రజలు విసిగిపోయారని విమర్శించారు. గత వైఎస్సార్సీపీ పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందని, జగనన్న అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రచారం చేసుకోవడంలో వెనుకబడ్డామన్నారు. వైఎస్సార్సీపీ హయాంలో చేసిన అభివృద్ధి అడుగడుగునా రాష్ట్ర వ్యాప్తంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో మంగళగిరి పట్టణ, మండల అధ్యక్షులు ఆకురాతి రాజేష్ నాలి వెంకట కృష్ణ, తాడేపల్లి పట్టణ, మండల అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి, అమరా నాగయ్య, దుగ్గిరాల మండల అధ్యక్షులు శివగోపయ్య, వైఎస్సార్సీపీ నాయకులు ఈడులమూడి డేవిడ్ రాజు, ఫిరోజ్, పి. రత్నకుమారి, ముదిగొండ ప్రకాష్ మల్లవరపు సుధారాణి, సంకె సునీత, భూక్యా షాలిని, తమ్మిశెట్టి గౌతమి, సుధాకర్, బుజ్జి, గోరేణాలు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు. చినకాకానిలో.. మంగళగిరి మండల పరిధిలోని చినకాకాని గ్రామంలో వైఎస్ జగన్ మోహన్రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి స్థానిక నాయకులతో కలసి కేట్ కట్ చేసి, పేద ప్రజలకు దుప్పట్లు, విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా యువజన విభాగ అధ్యక్షులు గౌతమ్, నియోజకవర్గ లీగల్సెల్ అధ్యక్షులు సునీల్కుమార్, స్థానిక నాయకులు. కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## దాచేపల్లి లో పల్స్ పోలియో విజయవంతం.-92 శాతం మందికి పోలియో చుక్కలు



**దాచేపల్లి, (మేజర్ న్యూస్):** జాతీయ పోలియో నివారణ సంస్థ, కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన పల్స్ పోలియో కార్యక్రమం లో భాగంగా దాచేపల్లి పట్టణం తో సహా మండలం లోని అన్ని గ్రామాల్లో పల్స్ పోలియో నిర్వహించినట్లు దాచేపల్లి వైద్యాధికారి షేక్ సహీనా తెలిపారు. మండలం, పట్టణం తో కలిపి మొత్తం 7008 మంది 5 ఏళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయాల్సి ఉండగా 6,500 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు ఆమె తెలిపారు. 92 శాతం పూర్తయినట్లు వైద్యాధికారి తెలిపారు. మొత్తం 39 కేంద్రాల్లో సుమారు 160 మంది సిబ్బంది పల్స్ పోలియో లో పాల్గోన్నట్లు ఆమె తెలిపారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. పట్టణం, మండల పరిధిలో 4 గురు రూట్ అధికారులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారని, బస్టాండ్, రైల్వేస్టేషన్ వద్ద కూడా మొబైల్ పోలియో కేంద్రం ఏర్పాటు చేసినట్లు డాక్టర్ షహీనా తెలిపారు. ఈ కార్యక్రమం లో వైద్య, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు. మండలం లోని గామాలపాడు ఆరోగ్య కేంద్రం లో మాజీ ఎమ్మెల్యే, టిటిడి పాలకమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. పోలియో రహిత భారతదేశం కోసం 0 నుండి 5 సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులందరికి పోలియో చుక్కలు వేయించాలని జంగా కృష్ణమూర్తి ఈ సందర్భంగా తల్లిదండ్రులకు సూచించారు.

# నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ

## దుప్పట్లు పంపిణీ చేస్తున్న

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బండారుపల్లి. శ్రీనివాసరావు



**పొన్నూరు, మేజర్ న్యూస్ :** వికలాంగుల ని కాదు వారిని విభిన్న ప్రతిభావంతులని పిలవాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బండారుపల్లి శ్రీనివాసరావు అన్నారు . ఆయన మాట్లాడుతూ పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాల నరేంద్ర కుమార్ సూచనల మేరకు 66వ అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతు దినోత్సవ వేడుకల్లో భాగంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో స్థానిక నేతాజీ నగర్ పురపాలక ఉన్నత పాఠశాల నందు దుప్పట్ల పంపిణీ, అభినందన సభ నిర్వహించటం జరిగిందన్నారు. సమాజంలో నిరాదరణ కు గురై ఇబ్బందులు ఎదుర్కొంటున్న దివ్యాంగుల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ భరోసా పేరిట పెన్షన్లను రూ. 3000/- నుండి రూ .6000/- కి పెంచి ఆదుకున్నారన్నారు. వికలాంగులకు సేవ చేయటం తనకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. వికలాంగులు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించే దిశగా ముందుకు సాగుతున్నారన్నారు. వికలాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వికలాంగుల కొరకు రూ. 6000/- రూ. 10000/- రూ. 15000/- పెన్షన్లు అందజేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అతిధులచే కేక్ కట్ చేయించి వికలాంగులకు పంచటం జరిగింది. అనంతరం దాతల సహకారంతో వికలాంగుల హక్కుల పోరాట సమితి ద్వారా 200 మంది వికలాంగులకు దుప్పట్లు భోజనాలు అందజేయడం జరిగింది. అతిధులను పూలమాలలు దుశాలువా లతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహస్ర లింగేశ్వర స్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ జిఎంఎస్ గుప్తా, రోటరీ క్లబ్ సభ్యులు ఎన్ మేఘనాథ్, కే రామకృష్ణ, రామారావు, తోట భాను, పాములపాటి రవీంద్రనాథ్, రాజేంద్ర చౌదరి, నవ్యాంధ్ర వికలాంగుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా, భావపురి వికలాంగుల సేవా సంఘ అధ్యక్షులు జి ఆదిశేషు, ఎన్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పి శ్రీనివాస రెడ్డి, తెదేపా సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ చౌదరి , యూత్ నాయకులు చిలుక విజయ్, అంజుమన్ ఇస్లామిక్ అధ్యక్షులు మక్బూల్ బేగ్, విజయ్ డిజిటల్ ప్రతినిధి షేక్ కరీముల్లా కోగంటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి కి 40 శాతం ఓట్లు ఉన్నాయన్న సంగతి మరువరాదు

### అధికార పార్టీ శ్రేణులకు ఎమ్మెల్సీ ఏసురత్నం హితువు



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ప్రపంచానికి చీకటి వెలుగు ఉన్నట్లుగానే, వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కూడా ప్రస్తుత పరిస్థితులు అనుకూలంగా లేవని, అంతమాత్రాన పార్టీ భూస్థాపితం అయిపోతుందన్న అనుమానాల పార్టీ కార్యకర్తలకు నాయకులకు ప్రతిపక్ష పార్టీ నేతలకు అవసరంలేదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం పార్టీ శ్రేణులకు, ప్రతిపక్ష నాయకులకు స్పష్టం చేశారు. ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయినంత మాత్రాన అంతా అయిపోయిందని ప్రతిపక్ష పార్టీ శ్రేణులు భావించాల్సిన అవసరం లేదని జాతీయ ఎన్నికల కమిషన్ నివేదిక ప్రకారం 40 శాతం ఓటర్లు ఇంకా పార్టీతోనే ఉన్నారని గమనంలో ఉంచుకొని అధికార పార్టీ వ్యవహరించాలని హితవు పలికారు. మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకల సందర్భంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గం లోని 25 డివిజన్ పరిధిలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. 25వ డివిజన్ పరిధిలోని ఆదర్శనగర్ నందు ఆ ఏరియా వైసీపీ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 25 వ వార్డు పరిధిలో ఉన్న వైసీపీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ప్రాంగణంలో స్వచ్ఛతను మెరుగుపరుద్దాం





**శ్రీ శక్తి అద్భుత విజయం.. మహిళలతో ప్రతిరోజు పండుగలా బస్ డిపోలు**
**ఏపీఎస్ఆర్టీసీ జోన్ 3 నెల్లూరు జోనల్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్ రెడ్డి**
**స్వచ్ఛ ఉపకరణాల పంపిణీ చేసిన చైర్మన్**

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** ఆర్టీసీ ప్రాంగణంలో స్వచ్ఛతను మెరుగుపరుద్దామని ఏపీఎస్ఆర్టీసీ జోన్ 3 నెల్లూరు జోనల్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్ రెడ్డి... అన్నారు. ఆదివారం ఆర్టీసీ డిపోలో స్వచ్ఛభారతి స్వచ్ఛ ఆంధ్ర... స్వచ్ఛ పరికరాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పారిశుధ్య సిబ్బందిని, కార్మికులను, ప్రయణీకులను ఉద్దేసించి ప్రసంగిస్తూ బస్సు స్టేషన్ లను పరిశుభ్రంగా ఉంచుకోవలసిన ఆవశ్యకతను గురించి వివరించారు. బస్ స్టేషన్లలోని అన్ని డిపార్ట్మెంట్లను పరిశీలించి సిబ్బందితో మాట్లాడి అన్ని విభాగాలు మరింత అభివృద్ధి కోసం అనేక విలువైన సూచనలు చేశారు.ఆంధ్రప్రదేశ్లో స్త్రీ శక్తి పథకం పెద్ద ఎత్తున విజయవంతమైనదన్నారు. డిపోలలో ఎక్కడా చూసినా మహిళా మణులతో పండుగ వాతావరణం నెలకొని ఉన్నదని తెలిపారు. కర్ణాటక తెలంగాణ రాష్ట్రాల్లో కంటే కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్త్రీ శక్తి పథకం విజయవంతమైనదన్నారు. ఆర్టీసీ సిబ్బంది అంతా కూడా స్త్రీ శక్తి పథకానికి పూర్తిస్థాయిలో వారి సహాయ సహకారాలను ప్రయాణికులకు అందిస్తున్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎస్ కె కరిముల్లా ఇప్పటివరకు తన సర్వీస్ లో ఒక యాక్సిడెంట్ కూడా లేనందున ప్రత్యేకంగా అభినందించారు. ఉద్యోగులను, పారిశుద్ధ కార్మికులను సన్మానించారు. వరసగా రెండు సంవత్సరాల నుండి ఎనర్జీ, ఎఫిషియన్సీలో ప్రథమ స్థానం పొందినందుకుగాను సత్తెనపల్లి డిపో మేనేజర్ జి ఎస్ వి వి కుమార్ ను ప్రత్యేకంగా అభినందించినారు. b పల్నాడు డీటీపీవో అజితకుమారి డిపో అభివృద్ధికి అనేక సూచనలు చేసినారు. నరేంద్ర మోడీ, చంద్రబాబు నాయుడు చెబుతున్న విధంగా.. స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆర్టీసీ దిశగా డిపో పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు, డస్ట్ బిన్లను, స్లీపింగ్ పాడ్స్ ను, పారిశుద్ధ్య కార్మికులకు బట్టలను, యాప్రాన్లను పంపిణీ చేశారు.